విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక



టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్‌ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 28-10-2025 | సంపుటి : 11 | సంచిక : 256 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# దూసుకొస్తున్న మొంథా తుఫాన్

**సిఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ ఫోన్**

**అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ**

**లోకేశ్‌కు ప్రధాని కార్యాలయంతో సమన్వయ బాధ్యతలు**

**మంత్రులు అధికారులతో సమీక్షించిన చంద్రబాబు**



అమరావతి,అక్టోబర్27: మొంథా తుఫాన్ రాష్ట్రం వైపు దూసుకొస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో పలు అంశాలపై సీఎంతో ప్రధాని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను మోదీకి చంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్టీజీఎస్‌లో మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు. ప్రతి గంటకూ తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. కాల్వ గట్లు పటిష్ఠం చేసి పంటలకు నష్టం జరగకుండా చూడాలి. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. ఇక మొంథా తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్లో మాట్లాడారు. కేంద్ర సాయం పూర్తి స్థాయిలో ఉంటుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఇక మొంథా తుపాను ప్రభావంపై సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. తుఫానుపై ఆర్టీజీఎస్‌లో మంత్రులు, అధికారులతో చర్చించారు. ప్రతీ గంటకు తుఫాన్ కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కాలువ గట్లు పటిష్టం చేసి పంట నష్టం జరగకుండా చూడాలని అధికారులకు చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రోవైపు ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ దూరంలో ఉన్న మొంథా తుఫాన్.. 16 కి.మీ వేగంతో తీరాన్ని సమీపిస్తోంది. దీని ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు పడనున్నాయి.

## కాకినాడ వద్ద తీరం దాటనున్న మొంథా తుఫాన్



అమరావతి,అక్టోబర్27: మొంథా తుపాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో తీరం దాటనుందని తెలిపారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పి. నారాయణ, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో అధికారులకి పలు కీలక సూచనలు చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లాలో 12 మండలాలపై మొంథా తుపాను ప్రభావం ఉంటుందని తెలిసిన క్రమంలో ముందస్తు చర్యలు పకడ్బందీగా ఉండాలని సూచించారు పవన్ కల్యాణ్. ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వారికి అవసరమైన ఆహారం, రక్షిత తాగునీరు, పాలు, ఔషధాలు సమకూర్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు, గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు.

# ఒక్కో కుటుంబానికి రూ. 3 వేల సాయం: సీఎం చంద్రబాబు కీలక ఆదేశం



అమరావతి, అక్టోబర్ 27: మొంథా తుపాను కారణంగా పునరావాస కేంద్రాలకు తరలించిన ఒక్కో కుటుంబానికి రూ. 3 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని జిల్లా ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అలాగే ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని సూచించారు. మొంథా తుపాన్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం అమరావతిలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. అలాగే వారి కోసం వైద్య శిబిరాలను సైతం ఏర్పాటు చేయాలని చెప్పారు. అదే విధంగా జిల్లాల్లో అత్యవసర వైద్య సేవలు అందించే సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.భవిష్యత్‌లో వచ్చే తుపాన్లను ఎదుర్కొనే విధంగా చేపట్టే కార్యాచరణ ఒక రోల్ మోడల్‌గా ఉండాలని అధికారులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూడాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా బాధ్యత తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాల్లో తుపాన్ రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లదేని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వాలంటీర్లుగా వచ్చే వారిని సహాయక కార్యక్రమాలకు వినియోగించుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచన చేశారు.

# రైల్వే ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్

అమరావతి , అక్టోబరు27 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (ంఖ అఓ అష్ట్రజీనిటతీజీఎజీఎబీ ఔజీతిటబీ) ఏపీలోని రైల్వే ప్రాజెక్టుల పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగానే రైల్వే ప్రాజెక్టులపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ(సోమవారం) ఏపీ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.రైల్వే ప్రాజెక్టుల పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. ఈ సమీక్షకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రైల్వే శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ శ్రీవాస్తవ, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వే అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైల్వే ప్రాజెక్టులపై సంబంధిత అధికారులకి కీలక సూచనలు చేశారు. ఏపీలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి తక్షణం చేపట్టాల్సిన చర్యలు, రైల్వేశాఖ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై చర్చించారు సీఎం చంద్రబాబు.నడికుడి - శ్రీకాళహస్తి, గుంటూరు - గుంతకల్, గుణదల, ముస్తాబాద్ బైపాస్, రాయదుర్గ్ - తుముకూరు మధ్య రైల్వేలైన్ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షలో చర్చించారు.




రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి, రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణాలకు సంబంధించి రైల్వేశాఖకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలని పంపించిందని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ప్రస్తుతం ఏపీలో పురోగతిలో ఉన్న రూ.33,630 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు చేపట్టాల్సి ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## తుపాను తీరప్రాంతాల్లో సహాయక చర్యలు వేగవంతం చేయాలి.. మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు

అమరావతి, అక్టోబరు27 : మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండే నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు అంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ (దిశానిర్దేశం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు మంత్రి నారా లోకేష్.ప్రస్తుత సమాచారం ప్రకారం కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఆ ప్రాంతంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు అవసరమైన సాయం అందించాలని సూచించారు. అవసరమైతే కూటమి పార్టీలకు చెందిన కేడర్ ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆజ్ఞాపించారు. తుపాను ప్రభావిత తీరప్రాంతాలు, లంక గ్రామాల్లోని ప్రజల కోసం ముందస్తుగా సహాయ శిబిరాలను ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఆయా శిబిరాల్లోని నిరాశ్రయులకు అవసరమైన ఆహారం, నీరు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు మంత్రి నారా లోకేష్. భారీ వర్షాల కారణంగా ఎలాంటి అంటురోగాలు ప్రబలకుండా వైద్యా, ఆరోగ్య శాఖ సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర వైద్యసేవల కోసం అంబులెన్స్‌లు, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఆ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆజ్ఞాపించారు.

# తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు: మంత్రి నాదెండ్ల

అమరావతి, అక్టోబరు27 ): మొంథా తుపాను ( హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు క్షేత్రస్థాయిలో సేవలందించేందుకు పౌర సరఫరాల శాఖ సిద్ధమైందని ఆ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ఏపీవ్యాప్తంగా 12 జిల్లాల్లో తుపాను ప్రభావం అత్యధికంగా ఉందని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, వెస్ట్ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లాల్లో రేపు(మంగళవారం) ఉదయం 9 గంటల నుంచి రేషన్ షాపుల్లో నిత్యావసరాల సరుకులు అందజేస్తామని వెల్లడించారు మంత్రి నాదెండ్ల మనోహర్.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పౌర సరఫరాలశాఖ అందించే సేవలకు సిద్ధంగా ఉందని వివరించారు. 12జిల్లాల్లో 14,145...రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. 7లక్షలమంది లబ్ధిదారులకు ఉపయోగపడేలా నిత్యావసరాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. విద్యుత్ సరఫరా లేని ప్రాంతాల్లో జనరేటర్స్ అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పుకొచ్చారు మంత్రి నాదెండ్ల మనోహర్.జనరేటర్స్‌కు అవసరమైన డీజిల్, కిరోసిన్ కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. 12 జిల్లాల్లో 626 పెట్రోల్, డీజిల్ ఆయిల్ కంపెనీ అవుట్‌లెట్లు ఉన్నాయని వివరించారు. పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా ఉండేందుకు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి 3,543 లీటర్ల పెట్రోల్, డీజిల్స్‌ని అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతలకు 30,000 టార్పాలిన్లు అందుబాటులో ఉంచామని... వీటిని వినియోగించుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.




# దూసుకొస్తున్న మొథా తుఫాన్

**ఈదురుగాలులతో వర్షాలు ప్రారంభం**

**అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత**

అమరావతి,అక్టోబర్27:మొంథా తుఫాను రాష్ట్రం వైపు వేగంగా దూసుకొస్తోంది. ఇప్పటికే తుఫాన్ ప్రభావం ప్రారంభమైంది. కోస్తా జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. తుఫాను దగ్గరకు వచ్చే కొద్దీ తీవ్ర ప్రభావం పడనుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 18 కిలో మీటర్ల వేగంతో మొంథా తుఫాన్ కదిలింది. ప్రస్తుతానికి చెన్నైకి 520 కి.మీ, కాకినాడకు 570 కి.మీ, విశాఖపట్నానికి 600 కి.మీ దూరంలో తుఫాన్ కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం ఉదయానికి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తున్నాయి. అయితే వాతావరణం ప్రశాంతంగా ఉందని అశ్రద్ధగా ఉండవద్దని.. అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. తుఫాను ప్రభావం నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ కలెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఎస్పీలతో సమీక్ష జరిపారు. తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నందున ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశించారు. కాకినాడ జిల్లాలో 6 మండలాల్లో ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉందని.. కాకినాడ జిల్లాలో ఎక్కువ రిలీఫ్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు బ్లాక్ అయితే డైవర్షన్స్ ముందే మ్యాప్ చేసుకోవాలని.. జిల్లా, మండల కంట్రోల్ రూమ్ నెంబర్లు ప్రతి ఒక్కరికి చేరవేయాలని సూచించారు. చెట్లు, స్తంభాలు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. ముందుగానే ట్రాన్స్ ఫార్మర్లు, పోల్స్ సిద్ధంగా ఉంచాలని అధికారులకు తెలిపారు. జేసీబీలు, జనరేటర్స్ సిద్ధం చేయాలని.. భారీ హోర్డింగ్స్‌ను తొలగించాలని ఆదేశించారు. డెలివరీ దగ్గరలో ఉన్న గర్భిణీల కుటుంబాలను అలర్ట్ చేయాలన్నారు. మెడికల్ ఎమ్జంగ్÷న్సీ కోసం అంబులెన్సులు ఏర్పాటు చేయాలని వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు హోంమంత్రి అనిత స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



# సంపాదకీయం

మంగళవారం 28-10-2025

## వాయుగుండాలు

ప్రపంచంలోనే అతి పెద్ద తీరప్రాంతం బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉంది. సుమారు 50 కోట్ల మంది ఈ తీర ప్రాంతంలో నివసిస్తున్నారు.అలాగే ప్రపంచ చరిత్రలో అత్యంత ఘోరమైన తుపానుల్ని ఎదుర్కొంటోంది కూడా ఈ తూర్పు తీర ప్రాంతమే.వాతావరణ వివరాలను అందించే వెబ్ సైట్ వెదర్ అండర్ గ్రౌండ్‌లో ఈ తీరానికి సంబంధించి కొన్ని ఆసక్తికర వివరాలున్నాయి. ప్రపంచ చరిత్రలో అత్యంత ఘోరమైన 35 తుపానుల్లో 27 పెను తుపాన్లు ఈ తీరంలోనే సంభవించాయి.బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.ఘోరమైన తుపానులన్నీ బంగాళాఖాతంలోనే సంభవిస్తుంటాయని చెబుతారు వాతావరణ పరిశోధకులు. ఇక్కడ లోతు తక్కువగా ఉంటూ ఒక వైపుకు తీర ప్రాంతం వంగినట్లు ఉండి పల్లంగా ఉంటుంది.సాధారణంగా తుపాను సమయంలో వీచే బలమైన గాలులు నీటిని బలంగా ఒడ్డువైపుకు తోస్తాయి. ఫలితంగా అలల వేగం ఒక్కసారిగా పెరిగి నేరుగా తుపాను తీరాన్ని తాకుతుంది.బంగాళాఖాతం ఉపరితలంలో ఉష్ణోగ్రతలు ఎప్పుడూ అధికంగా ఉండటం కూడా ఈ పరిస్థితికి ఒక కారణం. ఫలితంగా తీవ్ర తుపానులు సంభవిస్తుంటాయి.''అక్కడ ఉష్ణోగ్రతల స్థాయి చాలా ఎక్కువ" అని భారత వాతావరణ పరిశోధన విభాగ అధిపతి డి.మహాపాత్ర వ్యాఖ్యానించారుప్రపంచవ్యాప్తంగా ఈ తరహా పెను తుపానులు సంభవించే మరికొన్ని తీర ప్రాంతాలు కూడా ఉన్నాయి. అందుకు ఉదాహరణ లూసియానాలోని గల్ఫ్ తీర ప్రాంతం.''కానీ బంగాళాఖాతపు ఉత్తర తీర ప్రాంతంలో తుపానులు ఒక్కసారిగా విరుచుకుపడి పెను నష్టానికి కారణమవుతాయి. భూమిమీద ఇంకెక్కడా ఇంత దారుణమైన పరిస్థితులు తలెత్తవు" అని హెస్సన్ అన్నారు.తూర్పు తీర ప్రాంతంలో జనసాంద్రత అధికంగా ఉండటం కూడా తీవ్ర నష్టానికి కారణమవుతోంది. ఇక ప్రపంచవ్యాప్తంగా ప్రతి నలుగురిలో ఒకరు తీర ప్రాంతాల్లోనే ఉంటున్నారు.తుపానుల వల్ల అనేక విపత్తులు ఎదురవుతాయి. బలమైన గాలుల కారణంగా భౌతిక నష్టం ఎక్కువగా ఉంటుంది. అలాగే సముద్రంలో అలల పోటు తీవ్రంగా ఉంటుంది ఈ రెండింటితో పాటు భారీ వర్షాలు జన జీవనాన్ని అస్తవ్యస్థం చేస్తాయి.సాధారణంగా బంగాళాఖాతంలోనూ, అరేబియా సముద్రంలో తరచూ తుపానులు వచ్చినా ప్రతి పదేళ్లకు ఒకసారి మాత్రమే ఈ స్థాయి తుపానులు విరుచుకుపడుతుంటాయి. మన భారతదేశ భౌగోళిక స్వరూప దృష్ట్యా మనం ఈ తూఫాన్లను చూస్తూ ఉంటాం. సాధారణంగా ఇవి భూమధ్య రేఖకు 500 కిమీ నుండి 25000 కిమీ ల మధ్య మాత్రమే ఏర్పడతాయి. అందుకే వీటిని మనం ఉష్ణ మండల తూఫాను గా సంబోధిస్తాము.తూఫాను అన్నది సముద్ర జలాల పై ఏర్పడే అల్ప పీడన ప్రాంతమే. కానీ ఇక్కడ కేంద్రం చుట్టూ ఉన్న ఎన్విరాన్మెంట్ కన్నా వెచ్చగా ఉండి అపసవ్య గడియార దిశలో తిరుగుతూ ఉంటుంది. ఇక్కడ నేను అతి తక్కువ శాస్త్రీయ పదాలు ఉపయోగించి అందరికీ అర్థం అయ్యేలా రాయడానికి ప్రయత్నిస్తాను.తూఫాను ఏర్పడడానికి ముందు కచ్చితంగా ఈ క్రింద తెలపబడిన అంశాలు ఉండి తీరాలి.ముందుగా సముద్ర ఉపరితల జల ఉష్ణోగ్రత కచ్చితంగా 26.5 డిగ్రీ సెంటిగ్రేడ్ కన్నా ఎక్కువ ఉండాలి.సముద్ర వాతావరణం గా ఉండాలివాతావరణ మధ్య పొరలలో ఎక్కువ ఆర్ద్రత లభించాలి.కరియోలిస్ ఫోర్స్ (ఇది తూఫాను అపసవ్య గడియార దిశలో తిరిగేందుకు)ఒక దృఢమైన వాతావరణ అలజడి (అల్ప పీడన ప్రాంతం)ఎప్పుడైతే పైన తెలుపబడిన అంశాలు వాతావరణం లో లభ్యమవుతాయో అప్పుడు ఒక అల్ప పీడనం తూఫాను గా రూపాంతరం చెందడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి.ముందుగా వెచ్చని తేమతో కూడిన సముద్ర ఉపరితల గాలులు వాతావరణ పై పొరలలోకి వెళ్ళేటప్పుడు తక్కువ సాంద్రత కలిగిన గాలిని క్రింది వాతావరణ పొరల్లో వదిలేస్తాయి. కాబట్టి అక్కడ అల్ప పీడన ప్రాంతం ఏర్పడుతుంది.ఎప్పుడయతే ఈ అల్ప పీడన ప్రాంతం ఏర్పడిందో, దానికి చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతం లోకి వచ్చి అది కూడా తేమను సంగ్రహించి పై పొరలలో కి వెళ్తుంది. ఈ ప్రక్రియ అలా జరుగుతూ ఉంటుందిఎప్పుడైతే ఈ వెచ్చనైన తేమతో కూడిన గాలి పై పొరలలో చల్లర్చబడినదో, వెంటనే మేఘాలు ఏర్పడుతాయి. ఆ పై సముద్ర ఉష్ణ శక్తి మరియు ఉష్ణ ఎవోపోరేషన్ దోహదపడి, కారియోలిస్ ఫోర్స్ కారణంగా ఈ మేఘాలు అప గడియార దిశలో తిరగడం ప్రారంభిస్తాయి.ఈ మేఘాలు, వాతావరణ అనుకూల స్థితుల దృష్ట్యా మరింత వేగం గా తిరుగుతాయి. ఇలా తిరగడం వలన ఉపరితల గాలుల తీవ్రత అధికంగా ఉంటాయి. ఈ ఉపరితల గాలులు (10ఎ ఎత్తు వద్ద) ఎప్పుడైతే 34 నాట్స్ (1 నాట్ = 0.514 ఎ/ఐ) చేరతాయో అప్పుడు ఆ వాతావరణ స్థితిని తూఫాను గా ప్రకటిస్తారు.ఈ గాలుల తీవ్రత నిర్దిష్ట పరిమితి దాటిన తర్వాత వాటి యొక్క స్థాయిని వాతావరణ శాఖ వారు వేరు వేరు స్టేజ్ లుగా ప్రకటిస్తారు.ఉష్ణ మండల తూఫాను (34 నుండి 47 నాట్స్ వరకు)తీవ్ర తుఫాను (48 నుండి 63 నాట్స్ వరకు)అతి తీవ్ర తుఫాను (64 నుండి 89 నాట్స్ వరకు)అత్యంత తీవ్ర తుఫాను (90 నుండి 119 నాట్స్ వరకు)మహా తూఫాను (120 నాట్స్ నుండి)ఈ తుఫాను ఎప్పుడైతే భూ భాగం పై కి వస్తుందో (ఈ పక్రియ ను తీరం దాటడం గా అభివర్ణిస్తారు) అప్పుడు ఈ భీకర ఉపరితల గాలులు మరియు అతి భారీ వర్షాల వల్ల తీవ్ర నష్టం కలిగిస్తుంది. అయితే తీరం దాటిన తరువాత నీటి లభ్యత లేక ఇవి క్రమేపీ వాటి తీవ్రతను కోల్పోతూ చివరకు నశిస్తాయి.1970 నవంబర్లో వచ్చిన సైక్లోన్ భోలా ప్రపంచ చరిత్రలోనే అత్యంత ఘోరమైన తుపానుల్లో ఒకటి. బంగాళాఖాతంలో సంభవించిన ఈ తుపాను కారణంగా సుమారు 50 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.

## పంజాబ్ లో ఐఎస్ ఐ కార్యలకలాపాలు...?

ఛండీఘడ్, అక్టోబరు 27, భారత్‌లో అల్లర్లు సృష్టించేందుకు, దాడులు చేసేందుకు, బాంబు పేలుళ్లు జరిపేందుకు పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐ నిత్యం ప్రయత్నిస్తోంది. ఉగ్రవాద సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తుంది. జమ్మూ కశ్మీర్ స్వాధీనమే లక్ష్యంగా ఇంతకాలం కార్యకలాపాలు సాగించిన ఐఎస్ఐ.. ఇప్పుడు రూట్ మార్చింది. కశ్మీర్‌లో భద్రత కట్టుదిట్టం కావడంతో పంజాబ్‌పై ఐఎస్ఐ దృష్టి పెట్టింది. అమృత్‌సర్ జిల్లలో భద్రతా బలగాల సోదాల్లో రాకెట్ ప్రొపెల్లర్ గ్రెనేడ్ (ఆర్పీజీ) పట్టుబడడం ఆందోళన కలిగించింది. ఇది 500 మీటర్ల దూరం వరకు యాంటీ ట్యాంక్ దాడులు చేయగల శక్తివంతమైన ఆయుధం. పెద్ద భవనాలు, రక్షణ వాహనాలు లేదా కాన్వాయ్‌లపై దాడికి వినియోగించవచ్చు. ఈ పరిణామం పంజాబ్‌లో ఉగ్రవాద చర్యలు మరోసారి చెలరేగే సూచనగా భావిస్తున్నారు.పంజాబ్‌కు పాకిస్తాన్‌తో 550 కిలోమీటర్ల పొడవైన సరిహద్దు ఉంది. ఇరువైపులా భాషా, సాంస్కృతిక సామ్యాలు ఎక్కువగా ఉండటంతో సరిహద్దు గమనించటం కష్టం అవుతోంది. తర్లోదడిణి మార్గాల్లో ఉగ్రవాదులు, ఖలిస్తాన్ అనుచరులు చొరబడేందుకు ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతున్నాయని ఇంటెలిజెన్స్ నివేదికలు వెల్లడిస్తున్నాయి.తరుణ్‌తారన్, గుర్దాస్‌పూర్, అమృత్‌సర్, పఠాన్‌కోట్, ఫజిల్కా జిల్లాలు పాకిస్తాన్ సరిహద్దులో ఉండటంతో తీవ్ర స్పర్శలో ఉన్న ప్రాంతాలుగా గుర్తించబడ్డాయి. ముఖ్యంగా తరుణ్‌తారన్ ఎంపీ అమృత్‌పాల్ సింగ్ పేరు ఖలిస్తాన్ ఉద్యమ పునరుద్ధరణతో ముడిపడింది. ఈ ప్రాంతంలో బింద్రావాల తర్వాత రెండో తరంగం ఆలోచన వ్యాప్తి చెందుతోందని కేంద్ర భద్రతా ఏజెన్సీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.2025కి ముందు నుంచి పంజాబ్ గగనతలంలో డ్రోన్ కార్యకలాపాలు పెరిగిన విషయం తెలిసిందే. పాకిస్తాన్ వైపు నుంచి గ్రెనేడ్లు, కమ్యూనికేషన్ పరికరాలు, మత్తు పదార్థాలు డ్రోన్‌ల ద్వారా తరలిస్తున్నారని ఇంటెలిజెన్స్ హెచ్చరికలు ఉన్నాయి. తాజా ఆర్పీజీ పట్టుబడటంతో ఈ డ్రోన్ నెట్‌వర్క్ మరింత ప్రమాదకర దిశగా వృద్ధి చెందుతోందన్న సందేహం మరింత బలపడింది.మునుపు పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై జరిగిన ఉగ్రదాడి తర్వాత ఇప్పుడు అదే ప్రాంతంలో సరిహద్దు మార్గాల వద్ద భద్రత కఠినతరం చేశారు. హైవే మూసివేత తదితర చర్యలు చేపట్టడం ప్రభుత్వం ఈ ముప్పును ఎంత జాగ్రత్తగా పరిగణించిందో సూచిస్తోంది. కశ్మీర్‌లో ఉగ్ర నెట్‌వర్క్ బలహీనపడటంతో ఐఎస్ఐ ఇప్పుడు పంజాబ్‌ను కొత్త స్థావరంగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని కేంద్ర ఇంటెలిజెన్స్ నివేదిక తేల్చింది. అమృత్‌సర్‌లో పట్టుబడ్డ ఇద్దరు యువకుల అరెస్టు ఈ కుట్రలో భాగమని దర్యాప్తు అధికారులు పరిశీలిస్తున్నారు.పంజాబ్ సరిహద్దుల్లో ఆర్పీజీ స్వాధీనం కావడం భారత భద్రతా వ్యవస్థకు కొత్త హెచ్చరికగా నిలిచింది. కశ్మీర్ తర్వాత పంజాబ్‌ను అస్థిరం చేయాలన్న పాకిస్తాన్ ఉద్దేశ్యం స్పష్టమవుతోంది. కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో సరిహద్దు భద్రతను మరింత కట్టుదిట్టం చేయడం తప్పనిసరి అనే సందేశం ఈ ఘటన మళ్లీ గుర్తు చేసింది.

## పాకిస్తాన్‌కు వాటర్ ట్రబుల్స్



లాహోర్, అక్టోబరు 27, పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ దశాబ్దాల నాటి సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసి పాకిస్తాన్‌ను నీటిదెబ్బ కొట్టింది. అవసరం ఉన్నప్పుడు ఆపి.. అవసరం లేనప్పుడు వదులుతూ వరదలు సృష్టిస్తోంది. దీంతో పాకిస్తాన్ ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇక ఇప్పుడు ఆఫ్గనిస్తాన్ కూడా భారత్ బాటలో పయనిస్తోంది. ఆఫ్గనిస్తాన్?పాకిస్తాన్ మధ్య ఎలాంటి జల ఒప్పందాలు లేవు. దీంతో ఆఫ్గనిస్తాన్ నుంచి పాకిస్తాన్‌లోకి ప్రవహించే నీటిని నియంత్రించాలని నిర్ణయించింది. తాలిబన్ నాయకత్వం కునార్ నది ప్రవాహాన్ని నియంత్రించే ప్రణాళికలు వేగవంతం చేసింది. తాలిబాన్ నాయకుడు హైబతుల్లా ఖుల్‌జాదా ఆదేశాల మేరకు, స్థానిక ఇంజినీర్లు కాంట్రాక్టర్లతో డ్యాం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. తమాషా ఏమిటంటే.. ఈ ప్రాజెక్టులో కేవలం భారత్ సాంకేతిక సలహాలు మాత్రమే ఉపయోగించవచ్చని సూచించారు. ఇతర దేశాల జోక్యాన్ని పూర్తిగా నిరోధించారు. ఈ నిర్ణయం పాకిస్తాన్‌కు వ్యూహాత్మకంగా మరొక దిశలో దెబ్బతీయబోతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.హిందూకుష్ పర్వత శ్రేణుల వద్ద నుంచి ఉద్భవించే కునార్ నది, ఆఫ్గనిస్తాన్‌లోని నంగర్‌హార్, కునార్ రాష్ట్రాల మీదుగా ప్రవహించి, చివరగా కాబూల్ నదిలో కలుస్తుంది. అక్కడి నుంచి ఇది పాకిస్తాన్ సరిహద్దు చేరి చిత్రాల్ నదిగా పేరు మార్చుకుంటుంది. తర్వాత పంజాబ్, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రాలకు సాగు, తాగునీటి మూలంగా మారుతుంది. ఈ నదిపై ఆఫ్గన్ డ్యాం పూర్తి అయితే, పాకిస్తాన్‌లోని రెండు ప్రధాన వ్యవసాయ రాష్ట్రాలకు నీటి సరఫరా తీవ్రంగా తగ్గిపోతుంది. నీటి కొరతతో సాగు వ్యవస్థలు దెబ్బతినడమే కాక, పాకిస్తాన్‌లో ఆహార భద్రత కూడా సంక్షోభంలో పడే అవకాశం ఉంది.ఆఫ్గనిస్తాన్‌కు భారత్ ఇప్పటికే జలాభివృద్ధి రంగంలో కీలక మద్దతు అందిస్తోంది.? 2016లో సల్మా డ్యాం (ఇండియా?ఆఫ్గన్ ఫ్రెండ్షిప్ డ్యాం) నిర్మాణానికి 100 మిలియన్ డాలర్లను భారత ప్రభుత్వం ఖర్చు చేసింది. ఇది 42 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యంతో పాటు 85,000 ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. ప్రస్తుతం షాతూత్ డ్యాం పనులు కొనసాగుతున్నాయి, దీనికి 250 మిలియన్ డాలర్ల పెట్టుబడి కేటాయించబడింది. ఈ డ్యాం ద్వారా కాబూల్ పట్టణానికి తాగునీరు, వ్యవసాయ అవసరాలు తీరుస్తుంది. ఇప్పుడు కునార్ నది ప్రాజెక్టులో భారత్ సలహాదారుడిగా పాల్గొనడం, పాకిస్తాన్‌కు డిప్లొమాటిక్ ఒత్తిడిని పెంచుతోంది.భారత్ సింధూ ఒప్పందాన్ని నిలిపివేయడం, ఆఫ్గన్ కూడా కునార్ నది ప్రవాహాన్ని నియంత్రించేందుకు సన్నద్ధం కావడంతో పాకిస్తాన్ రెండు వైపులా నీటి ఒత్తిడిలో చిక్కుకుంటోంది. ఒకవైపు భారత్ సరిహద్దు నుంచీ నీటి ప్రవాహం తగ్గుతుండగా, మరోవైపు ఆఫ్గన్ సరిహద్దు నుంచీ నిల్వ డ్యామ్ నిర్మాణం అతడిని ఆర్థికంగా బిగించబోతుంది. తాలిబన్ ప్రభుత్వం మొదటిసారి జల వనరులను జాతీయ ఆస్తిగా పరిగణించి, వాటిని భద్రపరిచే ప్రణాళికలను సీరియస్‌గా తీసుకుంది. ఇది కేవలం పాక్‌పై ఒత్తిడికే కాదు, తమ అంతర్గత నీటి అవసరాలు, విద్యుత్ ఉత్పత్తి, సాగు భూముల విస్తరణకు కూడా కీలకం.కునార్ నది ప్రాజెక్ట్ ద్వారా ఆఫ్గనిస్తాన్ తన భౌగోళిక ప్రభావాన్ని విస్తరించడమే కాకుండా, భారత్‌తో వ్యూహాత్మక సంబంధాలను మరింత బలపరిచింది. పాకిస్తాన్‌కు మాత్రం ఇది మరో జల సంక్షోభం గంట మోగించినట్లే. భారత్?ఆఫ్గన్ జలసహకారం కొత్త సమీకరణానికి ఆరంభం కావొచ్చు. ఇది దక్షిణాసియా భవిష్యత్తును ప్రభావితం చేసే అవకాశం ఉంది.

## ప్రైవేట్ బస్సులు సరే...ఆర్టీసీ బస్సుల సంగతేంటీ...

హైదరాబాద్, అక్టోబరు 27, కర్నూలులో వేమూరి ట్రావెల్స్ సంస్థకు సంబంధించిన బస్సు అగ్ని ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో దాదాపు 20 మంది దాకా చనిపోయారు. అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ప్రమాదం తర్వాత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తెలంగాణ ఆర్టిఏ విస్తృతంగా తనిఖీచేస్తోంది. లోపాలు ఉన్న బస్సులను పక్కన పెడుతోంది. ఆ ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థల నిర్వాహకులపై కేసులు కూడా నమోదు చేస్తోంది.ప్రవేట్ సంస్థలు మాత్రమే కాదు.. ప్రజా రవాణా సంస్థగా పేరుపొందిన ఆర్టీసీలు కూడా పరిస్థితులు అలానే ఉన్నాయి. కర్నూలు ప్రమాదం తర్వాత ఆర్టీసీ సంస్థ వివరాలు చూస్తే నిజంగానేగ్భ్రాంతి కలిగించేలా ఉన్నాయి.. హైదరాబాద్ నగర పరిధిలోని జగద్గిరిగుట్ట ప్రాంతంలో కనీసం దూర ప్రాంత డ్రైవర్లకు విశ్రాంతి తీసుకోవడానికి మంచాలు కూడా లేవట. దీంతో వారు కిందనే పడుకోవాల్సిన పరిస్థితి. పైగా డ్రైవర్లకు నిద్ర కూడా సరిగ్గా ఉండడం లేదట. నైట్ హాల్ట్ సర్వీసులో వెళ్లే వారికి నిద్రపోవడానికి తగినంత సమయం.. ఇతర సౌకర్యాలు కూడా ఉండడం లేదట.రాత్రిపూట బస్సులను నడిపే డ్రైవర్లు మధ్యాహ్నం ఒకటి నుంచి రెండు గంటలకు స్టీరింగ్ పడితే రాత్రి 10 గంటలకు డ్యూటీ ముగుస్తుందట. ఈ ప్రకారంగా చూసుకుంటే ఏకధాటిగా ఎనిమిది నుంచి తొమ్మిది గంటల పాటు డ్రైవర్లు బస్సులు నడపాసి వస్తుందట. గమ్యం చేరిన తర్వాత చాలా ప్రాంతాలలో కనీస సదుపాయాలు లేవట. కొన్నిసార్లు రోడ్డు పక్కనే బస్సులు ఆపుకొని అందులో ఉన్న సీట్లపై డ్రైవర్లు నిద్రిస్తున్నరట. ఆర్టీసీ సంస్థ ఏర్పాటు చేస్తున్న గదులు చిన్నవిగా ఉండడంతో డ్రైవర్లకు




అవి సరిపోవడం లేదట. పైగా ఆ రూములలో పడకలు లేకపోవడంతో కటిక నేల మీదనే నిద్రపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.భోజనం చేసిన తర్వాత నిద్రపోయేసరికి రాత్రి 11 గంటల 30 నిమిషాల వరకు అవుతోందట. రూట్ ఆధారంగా తెల్లవారుజామున మూడు గంటల 30 నిమిషాల నుంచి నాలుగు గంటల మధ్యలో నిద్ర లేచి నాలుగు గంటల 30 నిమిషాల వరకు మళ్ళీ స్టీరింగ్ పట్టుకోవాల్సి వస్తుందట. ఈ ప్రకారం డ్రైవర్లకు నిద్రపోవడానికి కేవలం 5 గంటల వరకే సమయం ఉంటుంది. ఇలాంటి క్రమంలో ఎటువంటి పొరపాటు జరిగిన సరే అది భారీ ప్రమాదానికి కారణం అవుతుంది.హైదరాబాద్ నుంచి మొదలు పెడితే ఇతర నగరాలకు ప్రైవేటు ఆపరేటర్లు నడిపించే బస్సుల్లో కూడా ఇద్దరు డ్రైవర్లు ఉంటున్నప్పటికీ? వారికి తగిన స్థాయిలో విశ్రాంతి ఉండడం లేదు. కొన్ని సందర్భాలలో ప్రవేటు బస్సు ఆపరేటర్లు రెండో డ్రైవర్ పడుకునే బెర్త్ కూడా అమ్ముకుంటున్నారు. దీంతో రెండవ డ్రైవర్ కూడా కంటిమీద కునుకు లేకుండానే ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.హైదరాబాదులోని ఉప్పల్ ప్రాంతంలో నైట్ హాల్ట్ చేసే బస్సులు డ్రైవర్లకు ఏమాత్రం సౌకర్యాలు లేవు. వరంగల్ రెండో డిపోలో 19 బస్సులు ఉన్నాయి. తొర్రూరు డిపోలో 18 బస్సులు ఉండగా.. ఇవన్నీ కూడా రోడ్డు పక్కనే హాల్ట్ అవుతున్నాయి. దీంతో బస్సుల్లోనే డ్రైవర్లు నిద్రపోతున్నారు. చివరికి సులబ్ కాంప్లెక్స్ లలో కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. రాత్రి 11 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటే.. నిద్రపోయేసరికి 11:30 దాటుతోంది. మళ్లీ తెల్లవారుజామున 4:00 కల్లా లేవాల్సి వస్తోంది. కొన్ని బస్సులు అయితే మూడు గంటలకే మొదలు కావడం అత్యంత విషాదం. ఇలా చెప్పుకుంటూ పోవాలి గాని దారుణాలు చాలానే ఉన్నాయి. మరి ఇలాంటి పరిస్థితులు ఉన్నచోట ప్రజా రవాణా ఎలా భద్రం? ప్రయాణికుల ప్రాణాలు ఎలా సురక్షితం?

## భద్రతపై భారత్ మరింత దృష్టి....

హైదరాబాద్, అక్టోబరు 27,ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ త్రివిధ దళాల బలోపేతంపై మరింత దృష్టిపెట్టింది. మన సైనిక శక్తి ప్రపంచానికి తెలియడంతో సరికొత్త ఆయుధాలతోపాటు సరికొత్త సైన్యాన్ని అప్‌గ్రేడ్ చేస్తోంది. సమకాలీన యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. ఈ క్రమంలోనే "భైరవ్ బెటాలియన్లు" రూపుదిద్దుకున్నాయి. సైన్యంలో ఇదో కీలక పరిణామం. ఆధునిక పరికరాలు, స్మార్ట్ సెన్సర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఈ యూనిట్లు అత్యంత వేగంగా స్పందించగల సామర్థ్యం కలిగి ఉంటాయి. లెఫ్టినెంట్ అజయ్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. నవంబర్ 1న తొలి భైరవ్ దళం రంగప్రవేశం చేస్తుంది. ఇప్పటికే ఐదు యూనిట్లు శిక్షణ దశలో ఉండగా, మరో 20 పైగా సిద్ధం చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.భైరవ్ యూనిట్ల ప్రధాన లక్ష్యం ? సాధారణ పదాతిదళాలు లేదా ప్రత్యేక బలగాలు నేరుగా వీలుపడనప్పుడు వ్యూహాత్మకంగా సాహసోపేతమైన ఆపరేషన్లు నిర్వర్తించడం. ఒక్కో యూనిట్‌లో 250 మంది అత్యంత నిపుణులైన జవాన్లు, 7?8 మంది అధికారిస్థాయి నాయకత్వంతో ఉంటారు. వీరు శత్రు భూభాగంలో లోతుగా ప్రవేశించే తక్షణ దాడులు, ఆపరేషన్లు, సీక్రెట్ మిషన్‌లు నిర్వర్తించగల నేర్పు కలిగి ఉంటారు. సంఖ్యాపరంగా తక్కువగా ఉన్నప్పటికీ, క్రియాశీలత, సమర్థత పరంగా వీరి ప్రాధాన్యం ఎంతో ఎక్కువ.భైరవ్ దళాల ప్రవేశం భారత సైన్యంలో మారుతున్న రణరీతులను ప్రతిబింబిస్తోంది. భవిష్యత్తులో యుద్ధాలు కేవలం బలంపై కాకుండా టెక్నాలజీ, వేగం, గూఢచారి సమాచారంపై ఆధారపడతాయి. ఈ యూనిట్లు వీటన్నింటిని సమన్వయం చేస్తూ భవిష్యత్ యుద్ధరంగానికి సరైన మోడల్‌గా నిలుస్తాయి. దేశ భద్రతా వ్యవస్థలో ఇవి ఒక కొత్త అధ్యాయం ఆరంభమనే చెప్పాలి.భైరవ్ బెటాలియన్లు భారత రక్షణ వ్యవస్థలో సంస్కరణాత్మక మార్పుకు సూచిక. ఇవి శత్రు ప్రాంతాల్లో తక్షణ చర్యకు ప్రత్యేక యాంత్రిక మానవ శక్తుల్లా పనిచేస్తాయి. ఇలాంటి యూనిట్లు సైన్యంలో చేరడం భవిష్యత్తు సమర వ్యూహాలకు భారత సైన్యం పూర్తిగా సిద్ధమైందని చెప్పవచ్చు.

## అమెరికా అభివృద్ధిలో భారతీయులు కీలకం

న్యూయార్క్, ఆక్టోబరు 27,ఇండియా లేకుంటే.. అమెరికా లేదు.. రెండు దశాబ్దాల క్రితం అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ అన్నమాటలు ఇవి. అమెరికా అభివృద్ధిలో భారతీయుల పాత్రను గుర్తించి చేసిన వ్యాఖ్యలు ఇవీ. తర్వాత వచ్చిన పాలకులు కూడా ఇంత ఓపెన్ కాకపోయినా భారతీయులకు తగిన ప్రాధాన్యం ఇచ్చారు. భారత సంతతికి చెందినవారికి కీలక పదవులు కట్టబెట్టారు. తాజాగా డొనాల్డ్ ట్రంప్ తన 2.0 పాలనలో కూడా భారత సంతతికి చెందినవారికి కీలక బాధ్యతలు అప్పగించారు. ఇక అమెరికాలో అత్యాధునిక సాంకేతికత, ఆరోగ్య సేవలు, వ్యాపార రంగాల్లో భారతీయ వలసవాసుల పాత్ర అమెరికా ఆర్థికవ్యవస్థకు బలాన్నిస్తోంది. తాజా పరిశోధన ప్రకారం ఇండియన్ మూలాల వలసదారులు అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి ఇతర దేశాల వలసదారుకన్నా అత్యధిక ఆర్థిక లాభాన్ని తెచ్చిపెడుతున్నారు.తాజా అధ్యయనం తెలిపిన ప్రకారం, ఒక్కో భారతీయ వలస కుటుంబం, వారి సంతానం మూడున్నర దశాబ్దాల్లో సగటున 1.7 మిలియన్ డాలర్లు(దాదాపు రూ.14 కోట్లు) మేర ప్రభుత్వానికి నికర లాభాన్ని అందించింది. ఇది ఇతర వలస జనాభా గుంపులతో పోలిస్తే చాలా ఎక్కువ. చైనా వలసదారులు 900,000 డాలర్లు, ఫిలిప్పీన్స్ వాసులు 650,000 డాలర్లు, కొలంబియా వాసులు 500,000 డాలర్లు, వెనిజులా వాసులు 400,000 డాలర్లు, డొమినికన్ రిపబ్లిక్ వలస వాదులు 200,000 డాలర్లు, క్యూబా వలసవాదులు 150,000 డాలర్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. వలసదారులు చెల్లించిన పన్నుల నుంచి వారు పొందిన ప్రజా సేవలు, సబ్సిడీలను తగ్గించిన తర్వాత లభించిన నికర ఆర్థిక ప్రయోజనాన్ని ఈ లెక్కలు సూచిస్తున్నాయి.భారతీయులు అమెరికాలో టెక్నాలజీ, మెడిసిన్, ఫైనాన్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి రంగాల్లో ప్రధాన భాగస్వామ్యం వహిస్తున్నారు. అత్యధిక విద్యార్హతలు, ఉన్నత వృత్తి నైపుణ్యాలు, దీర్ఘకాల స్థిరత వీరిని ఫిస్కల్ అసెట్‌గా నిలిపాయి. అనేక సిలికాన్ వ్యాలీ స్టార్టప్‌లలో భారత్ మూలం ఉన్న వ్యక్తులే స్థాపకులు కావడం, వేలాది మంది డాక్టర్లు, ఇంజినీర్లు, పరిశోధకులు అమెరికా సామాజిక మూలధనాన్ని బలోపేతం చేయడం ఇందుకు స్పష్టమైన ఉదాహరణ.ఈ లెక్కలు అమెరికా వలస విధానాల అమలు ఫలితాలను ప్రతిబింబిస్తున్నాయి. ఉన్నత నైపుణ్యం గల ప్రజలను ఆకర్షించే విధానాలు అమెరికా ఆర్థిక శక్తిని పెంచాయి. భారతీయ వలసదారులు అందులో ప్రముఖ పాత్ర పోషించారు. సామాజిక మాధ్యమాల్లో వలసదారులపై ఉన్న అపార్థాలను ఈ డేటా ఖండిస్తోంది.ఈ అధ్యయనం ప్రకారం, భారతీయ వలస సమాజం ఒక్క ఆర్థిక వనరుగా మాత్రమే కాదు, అమెరికా సాంస్కృతిక, శాస్త్రీయ, వ్యాపార ప్రగతిలో కీలక భాగస్వామిగా అవతరించిందని స్పష్టం అవుతోంది. మూడు దశాబ్దాల వ్యవధిలో ఒక్క కుటుంబం స్థాయి నుంచి కూడా ప్రభుత్వం బిలియన్ల డాలర్ల ఆదా సాధించడం భారత వలసదారుల ప్రాధాన్యానికి నిదర్శనం

## ఆటోలో హరీష్ రావు ప్రయాణం

హైదరాబాద్,గోకుల్ థియేటర్ నుంచి తెలంగాణ భవన్ వరకు మాజీ మంత్రి హరీష్ రావు ఆటోలో ప్రయాణించారు. హరీష్ రావు వెంట కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణా రావు ఉన్నారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన ఒక హామీ కూడా అమలు చేయకుండా మోసం చేసింది అని ఆటో డ్రైవర్ల ఆవేదన. ఇంటి కిరాయి లు కట్టలేక, పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని ఒక ఆటో డ్రైవర్ చెప్పారు. ఆటో కిస్తీలు కట్టలేక అప్పుల భాదతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నామని ఆటో డ్రైవర్ ఆవేదన వ్యక్తం చేసారు. .

## గులాబీలో ఏం జరుగుతోంది...



హైదరాబాద్, అక్టోబరు 27, జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత జనంలోకి వచ్చేసారు. పార్టీ ఏర్పాటు చేయకుండానే జాగృతి పేరుతో ఆమె ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తన మెట్టినిల్లు నిజామాబాద్ ప్రాంతం నుంచి ఆమె ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందరూ ఊహించినట్టుగానే గులాబీ పార్టీపై కవిత తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ గడ్డలోనే నేను కలిసి పోతాను. 20 సంవత్సరాలుగా కేసీఆర్, బీఆర్ఎస్ కోసం పనిచేశాను. కుట్రలు చేసి నన్ను బయటకి పంపించారు. ఇప్పుడు నా దారి వెతుక్కునే పనిలో ఉన్నాను. నిజామాబాద్ ప్రాంతంలో నా ఓటమి కుట్రనా? కాదా? ప్రజలు ఆలోచించాలి. ఎన్ని అవమానాలు జరిగిన మా నాన్న, భారత రాష్ట్ర సమితి మీద ఉన్న ప్రేమతో భరించాను. ఎన్ని రోజులపాటు కేసీఆర్ గారి నీడలో ఉన్నాను. ఇప్పుడు ఆ నీడ నుంచి నన్ను బయట పడేశారని” కవిత ఆరోపించారు. కవిత చేసిన ఆరోపణలు తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి. నిన్నటిదాకా అధికార కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో గులాబీ పార్టీ ఆరోపణలు చేసింది. మంత్రుల వ్యవహారాలను కథలుగా బయటపెట్టింది. కానీ ఇప్పుడు కవిత తన తండ్రి పార్టీ గురించి అసలు విషయాలు చెబుతోంది. పైగా తనను ఓడించారని విమర్శిస్తోంది. వాస్తవానికి కెసిఆర్ కుమార్తె జోలికి రావాలంటే పార్టీలో ఎవరితరమూ కాదు. అయితే ఇదంతా తన కుటుంబంలోని కొంతమంది సభ్యులు చేశారని కవిత ఆరోపిస్తోంది. ఆ ఆరోపణలకు ఆమె కట్టుబడి ఉంటానని ఇటీవల స్పష్టం చేసింది. ఈ ప్రకారం చూసుకుంటే కవిత కుటుంబాల్లోని కీలకమైన వ్యక్తులే ఆమె ఓటమికి కారణమయ్యారని తెలుస్తోంది. అయితే కేవలం తన ఓటమి గురించి మాత్రమే ఆగిపోనని.. ఇంకా సంచలన విషయాలను బయటపెడతానని కవిత చెబుతోంది. గులాబీ పార్టీలో ఇన్ని రోజుల వరకు ఏం జరిగింది? తనను ఎవరు ఇబ్బంది పెట్టారు? ఎవరి కుట్రలకు తాను బలయింది.. అనే విషయాలను కవిత వెల్లడిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే నిన్నటి వరకు అంతర్గత ఉక్కపోతతో ఇబ్బందిపడిన కాంగ్రెస్ పార్టీకి.. కవిత చేసిన విమర్శలు ఒక్కసారిగా రిలీఫ్ ఇచ్చాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కాగిత చేసిన ఆరోపణలకు బలంగా ప్రచారం చేస్తోంది.

## నవంబర్ 3 నుంచి కాలేజీల బంద్

హైదరాబాద్, అక్టోబరు 27,తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు సమ్మె సైరన్ మోగించేందుకు రెడీ అయ్యారు. భవిష్యత్ కార్యచరణ సిద్ధం చేసుకొని ఆందోళనకు సన్నాహాలు చేస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలనే డిమాండ్‌తో నవంబర్ 3 నుంచి రాష్ట్రంలోని కాలేజీల బంద్‌కు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య నిర్ణయించింది. ఇప్పటికే ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందించిన సమాఖ్య, ఇప్పుడు జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించింది. తెలంగాణలో నవంబర్ 3 నుంచి నిరవధిక బంద్ చేయాలని నిర్ణయించాయి ప్రైవేటు కాలేజీలు. ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య జనరల్ బాడీ మీటింగ్‌లో ఈ మేరకు నిర్ణయం ప్రకటించారు. ప్రభుత్వం హామీ ఇచ్చి మళ్లీ నెరవేర్చక పోతే.. మార్చి , ఏప్రిల్‌లో జరిగే ఫైనల్ పరీక్షలు కూడా బాయ్‌కాట్ చేస్తామని హెచ్చరించారు. బకాయిలు అడిగితేనే ప్రభుత్వానికి విజిలెన్స్ తనిఖీలు గుర్తుకు వస్తున్నాయని.. ? బెదిరింపులకు భయపడి ఈసారి వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు దీపావళి నాటికి 1200 కోట్ల బకాయిలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం? ఇవ్వలేదని కాలేజీ యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దసరాకి 600 కోట్లు ఇస్తామని చెప్పి 200 కోట్లు మాత్రమే ఇచ్చిందని? మిగిలిన బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బకాయిల విడుదలపై తక్షణం క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం సమాఖ్య ప్రతినిధులు ఇప్పటికే మంత్రులను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. అయినా ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో బంద్ పాటించాలని నిర్ణయించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనను తీవ్రతరం చేస్తూ, నవంబర్ మొదటి వారంలో లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బందితో ‘చలో హైదరాబాద్’ నిర్వహించాలని ప్రైవేట్ ప్రొఫెషనల్ కళాశాలలు యోచిస్తున్నాయి. రాష్ట్రంలో దాదాపు 2,500 ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయని, వీటిలో ఇంజనీరింగ్, ఫార్మసీ, బి.ఎడ్, నర్సింగ్, ఇతర ప్రొఫెషనల్ ప్రోగ్రామ్‌లను అభ్యసిస్తున్న 15 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, ఎక్కువ మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి ఉన్నారని.. సొంతంగా ఫీజు చెల్లించలేని స్థితిలో ఉన్నారని తెలంగాణ ఉన్నత విద్యా సంఘాల సమాఖ్య తెలిపింది. ఈ విద్యార్థులలో ఎక్కువ మంది ఫీజు రీయింబర్స్‌మెంట్‌పైనే ఆధారపడి చదువుతున్నారు. బకాయిలు నిలిచిపోవడం వల్ల కళాశాలల నిర్వహణ, బోధనా ప్రమాణాలు దెబ్బతిని.. విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఈ నిరసన కార్యాచరణను ఖరారు చేసేందుకు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య నేడు జనరల్ బాడీ మీటింగ్‌ను నిర్వహించింది. ప్రభుత్వం ఈ సమస్యపై సానుకూలంగా స్పందించకపోతే.. రాష్ట్రంలోని ఉన్నత విద్య స్తంభించిపోయే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని సమాఖ్య ఉద్ఘాటిస్తోంది.

## తెలుగు టెక్ ట్యూట్స్..

కరీంనగర్, అక్టోబరు 27, తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాకు చెందిన ఒక యువకుడు తన సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ కంటెంట్ క్రియేషన్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని పొందారు. గోదావరిఖనిలోని యైటింక్లైన్ కాలనీకి చెందిన సయ్యద్ హఫీజ్ కు ఏకంగా యూఏఈ గోల్డెన్ వీసా లభించింది. సింగరేణి కార్మికుడి కుటుంబం నుంచి వచ్చి, ఉన్నత విద్య చదవకపోయినా.. తన సొంత టాలెంట్ తో ఈ స్థాయికి ఎదగడం తెలంగాణ వాసులకు గర్వకారణంగా నిలిచింది. హఫీజ్ 2011లోనే ‘తెలుగు టెక్ ట్యూట్స్’ పేరుతో తన యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ సుపరిచితులైన హఫీజ్.. తన వీడియోల ద్వారా డిజిటల్ స్టార్‌గా ఎదిగారు. ప్రధానంగా మొబైల్ ఫోన్లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్ల గురించి సమగ్రంగా వివరిస్తారు. కొత్త ఫోన్ల అన్‌బాక్సింగ్ .. వాటి ప్రత్యేకతలు, లాభనష్టాలు, అప్‌డేట్స్‌లోని పాజిటివ్, నెగటివ్ అంశాలను ప్రజల ముందు ఆవిష్కరిస్తారు.

# రగులుతున్న ఎగ్జిక్యూటివ్ వ్యవస్థ...

హైదరాబాద్, అక్టోబరు8 27, ప్రజాస్వామిక వ్యవస్థను సజావు గా నడిపించడంలో శాసన, న్యాయ, కార్య నిర్వాహక వ్యవస్థలది కీలక పాత్ర. అందు కే భారత రాజ్యాంగం ఈ మూడు వ్యవస్థలకు సమాన హక్కులు కల్పించింది. కానీ, శాసన వ్యవస్థ ప్రస్తుతం మిగిలిన రెండు వ్యవస్థలను నియంత్రిస్తున్నదనే విమర్శలున్నాయి. ముఖ్యంగా కార్యనిర్వాహక వ్యవస్థపై శాసన వ్యవస్థ ఆధిపత్యం కలిగి ఉందనే విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న పరిణా మా లు ఇవే తరహాలో ఉన్నాయి. వాస్తవానికి శాసన వ్యవస్థ చట్టాలను చేసి, నిర్ణయాలు తీసుకోవాలి. కార్యనిర్వాహక వ్యవస్థ ఆ నిర్ణయాలను అమలు చేయాలి. వాటి అమలులో తప్పులు దొర్లితే న్యాయవ్యవస్థ సరిదిద్దాలి. అయితే.. ఈ ఇది కేవలం మాటలకు పరిమితమవుతున్నది. శాసన వ్యవస్థ చేసిన నిర్ణయాలను అమలు చేయడంలో రాజకీయ జోక్యం రోజురోజుకు పెరిగిపోవడంతో కార్యనిర్వాహక వ్యవస్థ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. అది ఇప్పుడు ఏ స్థాయికి చేరిందంటే కార్యనిర్వాహక వ్యవస్థలో కీలకంగా వ్యవహరిస్తున్న ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నతాధికారులు స్వచ్ఛంద పదవీ విరమణ చేసే పరిస్థితి వచ్చింది. ఇటీవల ఆబ్కారీ శాఖ ముఖ్యకార్యదర్శి సయ్యద్ అలీ మూర్తజా రిజ్వీ వీఆర్ఎస్ తీసుకోవడం రాష్ట్రంలో చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో రాజకీయ నాయకుల చదరంగంలో ఉన్నతాధికారులు బల అవుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తమ ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరించి న అధికారులను బదిలీ చేయడం లేదా పక్క న పెట్టడమనేది ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న జరిగిదే. ఉదాహరణకు సీనియర్ ఐఏఎస్ అధికారి అర్విందకుమార్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పుడు, ఆయన అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు, మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డితో ఔటర్ రింగ్ రోడ్ టోల్ వేలం అం శంపై విభేదాలు తలెత్తాయి. రేవంత్‌రెడ్డి ఆ సందర్భంలో అర్విందకుమార్‌ను బీఆర్ఎస్ ఏజెంట్ అని ఆరోపించారు. తర్వాత పరిణామాల్లో రేవంత్‌రెడ్డి అరెస్టయ్యారు. అర్విందకుమార్ లీగల్ నోటీసులు ఇచ్చినప్పటికీ, రేవంత్‌రెడ్డి కౌంటర్ చర్యలకు ఉపక్రమించారు. అంతకుముందు అర్విందకుమార్ ఇంధన విభాగంలో ఉన్నప్పుడు, ఛత్తీస్‌గఢ్ నుంచి అధిక ధరకు విద్యుత్ కొనుగోలు లేఖ లీకైన ఘటనతో ఆయన్ను ఢిల్లీ తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, కొత్త సర్కార్ ఆయన్ను ముఖ్య వ్యవహారాల నుంచి పూర్తిగా దూరం చేస్తూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖకు బదిలీ చేసింది. అలాగే సీనియర్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళిని 2019లో అప్పటి బీఆర్ఎస్ ప్రభు త్వం ఆయన్ను స్టేట్ ఆర్కైవ్స్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు అప్పగించింది. అప్రాధాన్యత పదవి అప్పగించడంతో ఆయన విసిగిపోయి వీఆర్ఎస్ తీసుకున్నారు. అప్పుడాయన వివ క్ష, పనికి తగిన అవకాశం లేకపోవడం వంటి అంశాలను ఆయన కారణాలుగా చూపారు. తరువాత ఆయన ఆంధ్రప్రదేశ్‌లో అప్పుడు అధికారంలో ఉన్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి విద్యాశాఖ సలహాదారుగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఈ క్రమంలో ఆకునూరి మురళిని తిరిగి ఆహ్వానించారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇక సీనియర్ ఐఏఎస్ అధికారి బీఆర్ మీనా ఎంతో అనుభవం ఉన్న అధికారి అయినప్పటికీ, బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయన్ను అనేకసార్లు బదిలీ చేసిం ది. 2021లో మీనా పదవీ విరమణ చేశారు. మరో ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశంకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కీలక బాధ్యతలు దక్కలేదు. 2024 నవంబర్‌లో ఆయన వీఆర్ఎస్ తీసుకున్నారు. తర్వాత ప్రభుత్వం ఆయ న్ను టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించింది. 2023 చివర్లో

### రాజకీయాలకు బలైన అధికారులు..

కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత కూడా అధికార వ్యవస్థలో అస్థిరత ఆగలేదు. ఇప్పటికీ అది కొనసాగుతున్నది. కొత్త ప్రభుత్వం వచ్చిన వెంటనే అప్పటి పర్యాటకశాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్ మరోశాఖకు బదిలీ అయ్యారు. ఈ ఏడాది హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సమయం లో కంచ గచ్చిబౌలిలోని భూములపై ఒక ఏఐ ఆధారిత వీడియోను రీపోస్ట్ చేయడం సర్కార్‌కు ఆగ్రహం తెప్పించింది. దీంతో ఆమె ప్రాధాన్యత లేని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్‌కు బదిలీ అయ్యారు. తర్వాత ఆమె అరోగ్య కారణాలు నివేదించి దీర్ఘకాలిక సెలవులకు వెళ్లారు. గత నెలలో మరో పెద్దస్థాయి బదిలీ ల వేవ్ వచ్చింది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారు ల మాస్ బదిలీలు జరిగాయి. దీనిలో భాగంగానే సిరిసిల్ల కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను ప్రొటోకాల్ ఉల్లంఘన, హైకోర్టు మందలింపు తదితర కారణాలతో బదిలీ అయ్యారు. వివాదాలు, ఆరోపణలు..తాజాగా ఆబ్కారీశాఖలో కీలక పదవి బాధ్యతల్లో ఉన్న సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ చర్చకు మరింత ఊతమిచ్చింది. ఈ నెల 22న ఆయన ఆ నిర్ణ యం తీసుకున్నారు. మద్యం విధాన అమలు పై ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు, ఆయనకు మధ్య నెలకొన్న సంఘర్షణే కారణమని సమాచారం. ఈ ఘటన రాష్ట్రంలో రాజకీయంగా ప్రకంపనలు రేపింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సర్కార్ ఐఏఎస్ అధికారులను వేధించి అవినీతి లేదా రిటైర్మెంట్ వైపు నెట్టేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ వైఖరి కారణంగా ఐఏ ఎస్‌లు ఒత్తిడికి గురవుతున్నారని ఆరోపించా రు. 1989 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెం దిన సోమేశ్ కుమార్‌కు బీఆర్ఎస్ పాలనలో 2019 మధ్య సీఎస్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. కానీ, ఆయన 2024లో డీవోపీటీ/ క్యాట్ ఆదేశాల మేరకు ఏపీ క్యాడర్‌కు వెళ్లాల్సి వచ్చింది. దీంతో ఆయన వెంటనే స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు. రాజకీయ ఒత్తిడిని కారణంగానే ఆయన ఆ నిర్ణయం తీసుకు న్నట్టు కూడా ప్రకటించారు. బీజేపీ వర్గాలు ఆయన్ను ‘కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల్లో బీఆర్ఎస్‌కు అనుకూలమైన పాత్ర పోషించిన వ్యక్తి’ అని ఆరోపించాయి. ఇలాంటి తరహా తెలంగాణలో పాలనా స్థిరత్వంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. రాజకీయ పరిణామాలు మారుతు న్న కొద్దీ, అధికారులు వాటిని ఎదుర్కొవడం కంటే విధుల నుంచి తప్పుకొనేం దుకే ఆసక్తి చూపడం శోచనీయం. 2024 ఓఆర్ఆర్ అంశంపై సిట్ విచారణలు కొనసాగుతున్న నేపథ్యంలో మరికొందరు అధికా రుల భవితవ్యం సందేహంగానే అభిప్రాయం ఆ వర్గాల్లో ఉందని సమాచారం. 2014లో తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర కేడర్ బ్యూరోకాట్లు రాజకీయ ఆటుపోట్ల మధ్య ఊగిసలాడుతున్నారు. ముఖ్యంగా ఐఏఎస్ అధికారుల కెరీర్ రాజకీయ పరిణామాలకు బలైపోతున్నది. 2014 వరకు బీఆర్ఎస్ పాలన, ఆ తర్వాత పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ ఉన్నతాధికారులు తరచుగా బదిలీలకు గురవుతున్నారు. కొందరు లూప్ లైన్ పోస్టులకే పరిమితమవుతున్నారు. రాజకీయ విభేదాల వల్ల కొందరు ఐఏఎస్‌లు స్వచ్ఛంద విరమణ(వీఆర్ఎస్) తీసుకోవాల్సి రావడం సాధారణమైంది. పాలనాపరమైన విభేదాలు, కీలక పత్రాల లీకు వంటి ఆరోపణల కారణంగా చాలా మంది అధికారుల కెరీర్ దెబ్బతిన్నది. ‘మాది సన్నని తాడుపై నడక లాంటిదే.. కళ్లుమూసి ఆదేశాలు పాటించాలి. లేకుంటే పక్కకు తప్పించేస్తారు’ అని ఇటీవల ఒక అధికారి వ్యాఖ్యానించడం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు తార్కాణం. రాష్ట్రంలో మొత్తం 339 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో 153 మంది ఐఏఎస్, 133 మంది ఐపీఎస్, 53 మంది ఐఎఫ్ఎస్‌లు. –తెలంగాణ వచ్చిన నాటి నుంచే ఐఏఎస్ అధికారులు రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని ఆ వర్గాలు చెప్తున్నాయి. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తరచుగా తమలో కొందరిని బదిలీ చేయడం, ప్రాధాన్యం లేని పోస్టులకు పంపించడం జరుగుతున్నదని భావిస్తున్నాయి. కొందరు ఐఏఎస్‌లు ఈ పరిణామాలకు తాళలేక స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన సందర్భాలూ అనేకం. పాలనలో కీలకమైన వివరాలు మీడియాకు లీక్ చేసిన ఆరోపణల నేపథ్యంలో సీనియర్ ఐఏఎస్ అధికారి అర్విండ్ కుమార్ ఢిల్లీకి బదిలీ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన విపత్తుల నిర్వహణ విభాగం అనే అప్రాధాన్య పోస్టు బాధ్యతలు తీసుకున్నారు. విచక్షణ, పనులకు అవకాశం లేకపోవడం వంటి ఆరోపణల నేపథ్యంలో ఆకునూరి మురళీ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు. అనేక పరిణామాల తర్వాత ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్‌గా సేవలందిస్తున్నారు. ఐఏఎస్ స్మితా సబర్వాల్ ఆరునెలల క్రితం ఓ విషయంలో రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారనే ఆరోపణల నేపథ్యంలో బదిలీ అయ్యారు. –మంత్రి జూపల్లి కృష్ణారావుతో వచ్చిన కోల్డ్‌వార్ కారణంగా ఇటీవల సీనియర్ ఐఏఎస్ సయ్యద్ అలీ మూర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఏదేమైనా.. వరుసగా ఐఏఎస్ స్థాయి అధికారుల స్వచ్ఛంద విరమణ, బదిలీ అంశాలు తెలంగాణ పాలన స్థిరత్వంపై అనుమానాలను రేకెత్తిస్తున్నాయి.

## ఆగమాగం అవుతున్న తెల్లబంగారం

అదిలాబాద్, అక్టోబరు 27, ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పత్తి పంట సాగు రైతులను నిండముంచింది. పంట చేతికందుతున్న స మయంలో కురిసిన వర్షాలు పూత, కాయ రాలిపోవడానికి కారణమయ్యాయి. దీంతో కాయలు సరిగా విచ్చుకోలేదు. పొలాల్లో నీ రు నిలిచి పంట దెబ్బతింది. పత్తి పంట సా గుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు ని రాశే మిగులుతుంది. ఊహించని విధంగా ప్రకృతి కన్నెర్ర చేయడంతో తెల్లబంగారంతో నష్టాలు కలుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి పత్తికి ధర అధికంగా ఉన్నప్పటికీ ఆశించినంతగా దిగుబడి లేక పెట్టుబడులైనా వస్తాయో లేదోనని బా ధ పడుతున్నారు. వేల ఎకరాల్లో రైతులు ప త్తి పంట సాగు చేసినట్లు వ్యవసాయ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. జిల్లాలో కొన్ని మండలాల్లో అధికంగా నల్లరేగడి భూములు ఉండటంతో పాటు గతేడాది ఆశించిన దిగుబడి రాకపోవడంతో ఈసారి రైతులు పత్తి సాగుపై గంపెడాశాలు పెట్టుకున్నారు. పంట ఏపుగా పెరిగి కాయ పట్టే సమయంలో అధి క వర్షాలతో పంట ఎదుగుదల్లేక ఎర్ర తెగుళ్ల బారిన పడి దిగుబడి తగ్గిపోయిందని రైతు లు వాపోతున్నారు. గత ఏడాది ఎకరాకు 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి రాగా, ఈసారి ఎకరాకు 5 క్వింటాళ్లు దిగుబడి వచ్చే పరిస్థితిలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మార్కెట్లో పత్తి పంటకు ధర ఉన్న పంట ది గుబడి లేకుండా పోయి పెట్టుబడులు రాని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంట సాగుకు ఎకరాకు రూ. 20 వేలకు పైగా పెట్టుబడులు పెట్టి కౌ లు తీసుకొని పంటలు సాగుచేసిన తమ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని రైతులు మదనపడుతున్నారు. గత రెండేళ్ల క్రితం పత్తి పంటకు గులాబి రంగు పురుగు సోకి నష్టాల పాలు చేయగా ఈసారి అధిక వర్షాభావం తో ఇప్పట్టికే ఎర్ర పురుగు వైరస్ సోకి దిగుబడి తగ్గిపోయే దుస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం పంట బీమా అమలు చేసి రైతులను ఆదుకోవాల ని విజ్ఞప్తి చేస్తున్నారు. వానాకాల సీజన్లో అకాల వర్షం వల్ల పత్తి పంట పూర్తిగా నష్టపోవడం జరిగింది. పత్తిని తీసి మిల్లర్ల దగ్గరకి వెళ్తే కాయ, తేమ పేరు తో రూ. 4 వేలకు క్వింటాలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో మిల్లు యాజ మాన్యం రైతులను నిలువ దోపిడీ చేస్తున్నా రు. ప్రభుత్వం మద్దత్తు ధర రూ. 8వేల 110 ప్రకటించింది. కానీ పత్తి కొనుగోలు వ్యాపారులు మాత్రం సీసీఐ నిబంధనలు పట్టించికోకుండా రైతుల కష్టాలను దోచుకుంటున్నా రు. ప్రభుత్వం స్పందించి జిల్లా వ్యాప్తంగా అవసరమైనచోట్ల సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన పత్తి పంట రైతులను మద్దతు ధర పెంచి ఆదుకోవాలని కోరుతున్నారు. వ్యవసాయం మీద ఉన్న మక్కువతో భూమి కౌలు కు తీసుకుంటే న ష్టం వాటిల్లింది. భూ యజమానులకు నగదు చెల్లించి, పెట్టుబడికి అప్పు చేయాల్సి వస్తుంది. ప్రకృతి వైపరీత్యంగా పంట చేతికొచ్చిన సమయానికి వర్షాలు కురవడంతో ది గుబడి లేకుండాపోయింది. ఈసారి యూరియా బస్తాల కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డాం, సరైన సమయానికి అవ సరమైనంత ఎరువులు దొరకలేదు. ఈ సారి పంట కోసం చేసిన అప్పుకుడ తీరే ట్టు లేదు. కౌలు పైసలు కూడా వచ్చేలా లేవు, పంట బీమాను ప్రభుత్వం అమలు చేసి రైతులను ఆదుకోవాలి



## ఫుల్ జోష్ లో కేసీఆర్

హైదరాబాద్, అక్టోబరు 27,సార్ ఫుల్ జోష్‌లో కనిపిస్తున్నారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఫాంహౌస్‌కే పరిమితమైన గులాబీ బాస్ కేసీఆర్..జూబ్లీహిల్స్ బైపోల్‌పై పార్టీ నేతలతో సమీక్ష నిర్వహించారు. ఈ మీటింగ్‌కు పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు.. ముఖ్య నేతలంతా అటెండ్ అయ్యారు. ప్రతి ఒక్కరితో నవ్వుతూ మాట్లాడుతూ.. అందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారట గులాబీ బాస్. అంతేకాదు రివ్యూ మీటింగ్‌లో కేసీఆర్ మాట్లాడిన తీరు కూడా లీడర్లలో ఫుల్ కాన్ఫిడెన్స్ నింపిందట. ముందుగా కేసీఆర్ ఫుల్ యాక్టీవ్‌గా కనిపించడమే లీడర్లకు ఎక్కడా లేని సంతోషం నింపిందట. ఇక ప్రజా సమస్యలు, జూబ్లీహిల్స్‌లో ఉన్న పరిస్థితులపై కేసీఆర్ మాట్లాడిన మాటలు కూడా నేతలను అ?రటాక్ట్ చేశాయట. ఫాంహౌస్‌లో ఉన్నప్పటికీ సార్ ప్రతీ అంశాన్ని నిశితంగా గమనిస్తున్నారని..వచ్చేసారి అధికారం మనదే అని కాన్ఫిడెన్స్‌తో ఉన్నారని లీడర్లు తెగ హ్యాపీ అయిపోయారట. ఈ క్రమంలోనే అనారోగ్యం నుంచి కేసీఆర్ పూర్తిగా కోలుకున్నట్లు చెబుతున్నారు బీఆర్ఎస్ ముఖ్యనేతలు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో నిర్వహించిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సన్నాహక సమావేశంలో గులాబీ బాస్ చాలా యాక్టీవ్‌గా కనిపించారని అంటున్నారు లీడర్లు. మీటింగ్‌కు వచ్చిన వారందరిని పేరు పేరునా పలకరించారట. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై ఆరా తీయడంతో పాటు తన దృష్టికి వచ్చిన అంశాలను కూడా ప్రస్తావించారట. చాలా రోజుల తర్వాత తమ అధినేత అంత యాక్డీవ్‌గా..అధికారంలో ఉన్నంత జోష్‌లో కనిపించడంతో బీఆర్ఎస్ నేతలు హ్యాపీ అయిపోతున్నారు. ఇక ఈ సమావేశంలో కేసీఆర్ మాట్లాడిన మాటలు, ఇచ్చిన భరోసా గులాబీ నేతల్లో నూతన ఉత్తేజం నిపిందట. రెండేళ్లు కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు విసిగిపోయారని, ఇచ్చిన ఒక్క హామీని కూడా సరిగ్గా నెరవేర్చలేదని, జనానికి కాంగ్రెస్ సర్కార్‌పై నమ్మకం పోయిందని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు కేసీఆర్. ఇదే సమయంలో వచ్చే రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తామని అధినేత కేసీఆర్ నమ్మకంగా చెప్పడం బీఆర్ఎస్ నేతలకు బూస్టప్ ఇచ్చిందట.

మళ్లీ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతున్న సార్..

ఫాంహౌస్ మీటింగ్‌లో గులాబీ బాస్ మాట తీరును గమనించిన కారు పార్టీ లీడర్లు..సార్ మళ్లీ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతున్నారని అంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కేసీఆర్ ఒక సభలో పాల్గొంటారని అంటున్నారు. ఇక ఇక్కడి నుంచి మునుపటిలా యాక్టీవ్ కాబోతున్నారట. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది కాబట్టి..ఇప్పటినుంచే ప్రత్యేక కార్యాచరణతో మందుకెళ్లాలని కేసీఆర్ డిసైడ్ అయినట్లు తెలంగాణ భవన్ వర్గాల టాక్. ఈ క్రమంలోనే ఇకపై కేసీఆర్ రెగ్యులర్‌గా తెలంగాణ భవన్‌కు రానున్నట్లు తెలుస్తోంది. పార్టీ లీడర్లతో వరుస సమావేశాలు, కార్యకర్తల మీటింగ్‌లు, ప్రజా సమస్యలపై కార్యాచరణ రూపొందించడం వంటి యాక్టివిటీతో గులాబీ దళపతి బిజీ బిజీగా గడపనున్నారని ముఖ్య నేతలు చెబుతున్నారు. పరిస్థితులను బట్టి జిల్లాల పర్యటనలకు వెళ్లేందుకు కూడా ఆయన ప్లాన్ చేస్తున్నారట.

# దటీజ్ చంద్రబాబు



## 70ఏళ్ల వయస్సులో చాలెంజ్

విజయవాడ, అక్టోబరు 27 10 సంవత్సరాల వయసులో ఉన్న ఉత్సాహం 20 సంవత్సరాల వయసులో ఉండదు. ఇలా వయసు మారుతున్న కొద్దీ మనుషులలో మార్పులు వస్తుంటాయి. ఇది సహజంగా జరిగే ప్రక్రియే. కానీ కొంతమంది వయసు వెనక్కి పంపించేస్తుంటారు. తమ ఉత్సాహం ముందు.. తమ క్రమశిక్షణమందు వయసును చిన్నబోయేలా చేస్తారు. అటువంటి వారిలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకరు. వాస్తవానికి ఈ జాబితాలో చంద్రబాబు నాయుడు కు మొదటి స్థానం ఇవ్వాల్సి ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడుల కోసం నాడు చంద్రబాబు నాయుడు అనేక దేశాలు తిరిగారు. మైక్రోసాఫ్ట్ అనే సంస్థను హైదరాబాద్ తీసుకొచ్చారు. మైక్రోసాఫ్ట్ ద్వారా ఐటీకి ఒక ఎకో సిస్టం డెవలప్ చేశారు. ఈరోజు హైదరాబాద్ ఐటి విభాగంలో ఈ స్థాయిలో అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం చంద్రబాబు నాయుడు అనడంలో ఎటువంటి అనుమానం అక్కర్లేదు. ఈ విషయాన్ని అనేకమంది ముఖ్యమంత్రులు.. అనేకమంది నాయకులు ఒప్పుకున్నారు. చంద్రబాబు నాయుడు మొదటినుంచి కూడా ఆహారం తీసుకునే విషయంలో కట్టుదిట్టంగా ఉంటారు. ఏమాత్రం దానిని బ్రేక్ చేయరు. ఆయనకు ఎంతో కాలం నుంచి మధుమేహం ఉంది. అయినప్పటికీ అయినప్పటికీ దానిని నియంత్రణలో ఉంచుకుంటున్నారు. చంద్రబాబు ఎట్టి పరిస్థితుల్లో కూడా అన్నం తినరు. కేవలం తృణధాన్యాలను మాత్రమే ఆహారంగా తీసుకుంటారు. కాఫీ తాగుతారు. గ్రిల్డ్ ఫిష్ తీసుకుంటారు. నాన్ వెజ్ విషయంలో ఆయనకు చాలా లెక్కలు ఉంటాయి. ప్రతిరోజు ఉదయం వ్యాయామం చేస్తారు. యోగా చేస్తారు. మెడిటేషన్ కూడా చేస్తారు. అందువల్ల చంద్రబాబు ఏడుపదుల వయసు దాటినప్పటికీ కూడా ఉత్సాహంగా కనిపిస్తుంటారు. ప్రతి విషయాన్ని కూడా గుర్తుంచుకుంటారు. ఆ విషయాన్ని చెప్పడానికి ఏమాత్రం సంకోసించరు. చంద్రబాబు ప్రస్తుతం విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. అమరావతి ప్రాంతంలో రాజధాని నిర్మించడానికి వేగంగా అడుగులు వేస్తున్నారు. కేంద్రంలో అనుకూలమైన ప్రభుత్వం ఉన్నప్పటికీ చంద్రబాబు స్వీయ శక్తిని నమ్ముకుని ముందుకు వెళ్తున్నారు. ఈ వయసులో కూడా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రాంతంలో అనేక దేశాలను తిరిగివచ్చారు. అమరావతి ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న పెట్టుబడుల సదస్సుకు రావాలని అక్కడి కంపెనీల అధిపతులను కోరారు. అక్కడి ప్రభుత్వ అధినేతలను విన్నవించారు. అమరావతిలో భారీగా విదేశీ సంస్థలను తమ కార్యకలాపాలు ప్రారంభించే దిశగా చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకరకంగా ఇది సానుకూల అంశం. ఏపీ రాష్ట్రానికి మరింత సానుకూల అంశం. రాజకీయాల విషయాలను పక్కన పెడితే చంద్రబాబు ఈ వయసులో కూడా అక్కడికి వెళ్లడం ఒకరకంగా అద్భుతం అని చెప్పాలి. ప్రత్యేకమైన విమానాలు ఉన్నప్పటికీ.. అనేక రకాల సౌకర్యాలు ఉన్నప్పటికీ ఈ వయసులో ఆయన అక్కడికి వెళ్లడం మిరాకిల్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. కొన్ని రాష్ట్రాలలో చంద్రబాబు కంటే తక్కువ వయసు ఉన్నవారు.. చంద్రబాబుతో సమానంగా వయసు ఉన్నవారు.. చంద్రబాబు కంటే ఎక్కువ వయసు ఉన్నవారు ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్నారు. కానీ చంద్రబాబు మాదిరిగా ఎవరూ పెట్టుబడుల కోసం ఇతర దేశాలకు వెళ్లడం లేదు. ఇతర దేశాల కంపెనీల ప్రతినిధులను ఒప్పించడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి విషయంలో అహర్నిశలు శ్రమించడం లేదు. సాధారణంగా ఒక వయసుకు వచ్చిన తర్వాత చాలామంది ఉత్సాహంగా పనిచేయలేరు. ముఖ్యంగా 70 సంవత్సరాల వయసు దాటిన తర్వాత చాలామంది రిలాక్స్ అవ్వాలని కోరుకుంటారు. వయసు వల్ల వచ్చిన నీరసం కూడా ఇబ్బంది పెడుతూ ఉంటుంది. కానీ చంద్రబాబుకు అలసట అనేది తెలియడం లేదు. నీరసమనేది దరిచేరడం లేదు. ఈ వయసులో కూడా ఆయన ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నారు. తన కలల రాజధాని కోసం విపరీతంగా శ్రమిస్తున్నారు. కేంద్రం నుంచి మొదలుపెడితే విదేశాల వరకు ఆయన అన్ని తలుపులను కూడా తడుతున్నారు. ఉజ్వలమైన ఏపీ కోసం బలమైన అడుగులు వేస్తున్నారు. ఒక నాయకుడు అనే వాడు బలమైన సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. దృఢమైన ఆలోచనలను అమలు చేయాలి. ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుంది. ఇప్పుడు చంద్రబాబు చేస్తోంది కూడా అదే.

# కూటమి సర్కార్ లోనూ ఫ్యాన్ నేతలు చక్రం

రాజమండ్రి, అక్టోబరు 27 ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి పదిహేడు నెలలవుతుంది. అయితే ఇప్పటికీ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నది వైసీపీ నియమించిన వారేనట. ఈ మాటలన్నది ఎవరో కాదు. స్వయానా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చెప్పారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వైసీపీ నేత ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ప్రతి జిల్లాలో తన మనుషులను నియమించుకున్నాని, వారే జిల్లాల్లో ఇప్పటికీ రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని కొలికపూడి శ్రీనివాసరావు చెప్పుకొచ్చారు. కృష్ణా జిల్లాలోనూ రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నది గత ప్రభుత్వ హయాంలో కొడాలి నాని వద్ద ఉన్న ఒక వ్యక్తి అని, అతనే ఇప్పుడు కేశినేని చిన్ని కార్యాలయంలో కూర్చుని ఈ మాఫియాను నడుపుతున్నారని ఆయన తీవ్రమైన ఆరోపణలు చేశారు. కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఆయనకు రాష్ట్ర రాజకీయాలపై ఒక అవగాహన ఉందని అంటున్నారు. అందుకే ఆయన చేసిన ఆరోపణలను ఇప్పుడు టీడీపీ సోషల్ మీడియాలో కూడా కొందరు వ్యతిరేకిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి దాదాపు రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ వైసీపీ నేతల మనుషులే రేషన్ బియ్యం మాఫియాను నడుపుతుండటం సిగ్గుచేటని కామెంట్స్ పెడుతున్నారు. వైసీపీ నేతలను అరెస్ట్ చేయాల్సిందిబోయి వారిని అక్కున చేర్చుకోవమేంటని టీడీపీ అభిమానులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే వైసీపీ పాలనకు, కూటమి పాలనకు తేడా ఏముందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రతి జిల్లాలో ఒక మనిషిని ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి నియమించుకున్నారని, వారి ద్వారా రేషన్ డీలర్ల ను బెదిరించి ఇతర రాష్ట్రాలకు రేషన్ బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నారని కొలికపూడి శ్రీనివాసరావు చేసిన ఆరోపణలపై ఇప్పుడు జనసేనకు కూడా చుట్టుకుంది. జనసేనకు చెందిన నాదెండ్ల మనోహర్ పౌరసరఫరాల శాఖ మంత్రిత్వ శాఖను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే నెల్లూరు జిల్లా నేత కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చేసిన వ్యాఖ్యలు నాదెండ్లకు ఆగ్రహాన్ని తెప్పించాయి. తాజాగా కొలికపూడి చేసిన వ్యాఖ్యలతో ఆయన మరింత కోపానికి గురయినట్లు తెలిసింది. మొత్తం మీద కూటమిలో ఇప్పటికీ వైసీపీ నేతల హవా నడుస్తుందన్న కొలికపూడి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు కూటమి పార్టీల్లో మంటలు రేపుతున్నాయి. చంద్రబాబు వచ్చిన తర్వాత దీనికి ఫుల్ స్టాప్ పడుతుందని భావిస్తున్నారు.

# కాకినాడ నుంచి నక్కపల్లికి బల్క్ డ్రగ్స్

విజయనగరం, అక్టోబరు 27 మన దేశ ఔషధ రంగ భవిష్యత్‌ను పూర్తిగా మార్చే సత్తా ఉన్న మెగా ప్రాజెక్టు ఈ బల్క్‌డ్రగ్ పార్క్. కరోనా సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కేంద్రం వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కోవిడ్ టైంలో అసలు మాస్కలను కూడా భారీగా ఉత్పత్తి చేయలేని మన వైద్యరంగం ఉండేది. భవిష్యత్‌లో వైద్యపరంగా ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు కేంద్రం ప్రత్యేక ప్రణాళికలు రచించింది. అందులో భాగంగా దేశంలో అతి పెద్ద బల్క్‌డ్రగ్ పార్క్‌లను ఏర్పాటు చేయాలని భావించింది. దీని కోసం దేశంలోని అనేక రాష్ట్రాలు పోటీ పడ్డాయి. కానీ మూడు రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు నచ్చిన కేంద్రం వారికి ఆ అవకాశం కల్పించింది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లో ఈ డ్రగ్‌పార్క్‌లు ఏర్పాటుకు అంగీకరించింది. ఏడాదిన్నర లోపు ఈ డ్రగ్ పార్క్ మొదటి విడత ప్రారంభించాలనే లక్ష్యంతో పనులు ప్రారంభించారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో అనేక అవాంతరాలు కారణంగా ఇప్పటి అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయింది. ఈ ప్రాజెక్టు చేజారిపోకుండా వచ్చే మార్చి నాటికి మొదటి విడత పూర్తి చేస్తామని ప్రభుత్వం ఫైనల్ గడువు ఇచ్చి పనులు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన బల్క్ డ్రగ్స్ పార్క్‌ను విశాఖపట్నం సమీపంలోని నక్కపల్లి వద్ద ఏర్పాటుకు ప్రభుత్వాలు అంగీకరించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో దీన్ని దాదాపు 2000 ఎకరాల విస్తీర్ణంలో 1876 కోట్ల తో దీన్ని నిర్మించనున్నారు. ఇది కేవలం ఔషధాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యానికి ఇది ప్రతిబింబం. ఈ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతి, దాని ప్రత్యేక విలువ, భారతీయ ఫార్మా పటంలో నక్కపల్లిని నిలపనున్నాయి. బల్క్‌డ్రగ్ పార్క్ అంటే చాలా మందికి ఒక పెద్ద ఫ్యాక్టరీ లేదా ఫార్మా సిటీలా అనిపిస్తుంది. కానీ దాని ప్రాముఖ్యత అంతకు మించి ఉంటుంది. అసలు మెడిసిన్ పని చేయడానికి గల ప్రధాన కారణం అందులో ఉండే బల్క్‌డ్రగ్ లేదా యాక్టివ్‌ఫార్మస్యూటికల్ ఇంగ్రిడియంట్. ఒక టాబ్లెట్‌లో మందు చాలా తక్కువ మోతాదులో ఉంటుంది కానీ ఆ టాబ్లెట్ ఆకారం, రుచి, అన్ని వాతావరణాలకు తట్టుకునేలా ఉండేందుకు మరికొన్ని పదార్థాలు కలుపుతారు. ఈ బల్క్‌డ్రగ్స్‌ను పెద్ద ఫ్యాక్టరీలలో రసాయనిక చర్యల ద్వారా తయారు చేస్తారు. వాటిని శుద్ధి చేసి, నాణ్యత పరీక్షించిన తర్వాతే, మందులు తయారు చేసే కంపెనీలకు పంపిస్తారు. ఈ కంపెనీలకు ఫార్ములేషన్ ప్లాంట్స్ అంటారు. ఈ ఫార్ములేషన్ ప్లాంట్స్‌లో ఈ బల్క్ డ్రగ్స్‌ను ఇతర పదార్థాలతో కలిపి టాబ్లెట్లు, సిరప్‌లు క్యాప్సూల్స్‌గా మారుస్తారు. ఈ బల్క్ డ్రగ్స్ లేకపోతే మెడిసిన్ తయారు చేయడం అసాధ్యం. అందుకే, ఈ కీలకమైన ముడి పదార్థాల ఉత్పత్తిని ఒకే చోట కేంద్రీకృతంచేసి, అత్యాధునిక మౌలిక వసతులతో ఏర్పాటు చేసేదే బల్క్ డ్రగ్ పార్క్. నక్కపల్లిలో ఈ భారీ ప్రాజెక్టును ఇప్పుడే ఎందుకు ఏర్పాటు చేస్తున్నారనే ప్రశ్న వస్తుంది. దీనికి ప్రధాన కారణం కోవిడ్. 2019లో కరోనా మహమ్మారికి ముందు వరకు, భారతదేశం తన బల్క్ డ్రగ్ అవసరాలలో అధిక భాగాన్ని చైనా నుంచి దిగుమతి చేసుకునేది. అయితే కోవిడ్ సమయంలో చైనా నుంచి దిగుమతులు పూర్తిగా తగ్గిపోవడం, సరఫరా చైన్ తెగిపోవడం వల్ల మనం దేశం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఈ సంక్షోభమే తర్వాతే, మన దేశంలోనే ఎందుకు బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి చేయకూడదు అనే ఆలోచనకు భారత్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పార్క్ నక్కపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో భాగం. ఇది విజయవాడ–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, విశాఖపట్నం–కాకినాడ పెట్రోలియం, కెమికల్ అండ్ పెట్రోకెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్‌లో ఉంది. రాజయ్యపేట, బుచిరాజుపేట, చందనాడ, వెంపాడు, డోనివాని లక్ష్మీపురం గ్రామాల్లో విస్తరించి ఉంది. ఈ డ్రగ్స్ పార్క్ కోసం సౌత్ ఇండియాలో చాలా రాష్ట్రాల్లో తీవ్రంగా పోటీ పడ్డాయి. మొదట్లో ఈ పార్కును కాకినాడలో ఏర్పాటు చేయాలని భావించారు. నక్కపల్లి వద్ద భూమి సిద్దంగా ఉందని అక్కడికి తరలించారు. నక్కపల్లిలో ఈ పార్క్ ఏర్పాటు చేయడానికి చాలా కారణాలు ఉన్నాయి. రవాణా సౌకర్యం:- నేషల్ హైవేకు 16కు కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది. రైల్వే కనెక్టివిటీ కూడా ఐదు నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఎగుమతి దిగుమతులకు ఈ రైలవే లైన్ ఉపయోగపడుతుంది. పోర్టులు కూడా దగ్గరే:- గంగవరం పోర్టుకు చాలా దగ్గరగా ఉంది. విశాఖపట్నం పోర్టుకు 70 కిలోమీటర్లు, కాకినాడ పోర్టుకు 60 కిలోమీటర్ల దూరంలో ఉండటం దీనికి ఉన్న ప్రత్యేకత. వీటి కారణంగా ఉత్పత్తులు, ముడిసరకులు రవాణా మరింత సులభం అవుతుంది. విద్యుత్‌డ నీటి సౌకర్యాలు:- పారిశ్రామిక అవసరాల కోసం ప్రత్యేకమైన ఇండస్ట్రియల్ పవర్ గ్రిడ్ ఉంది. భవిష్యత్‌లో పునరుత్పాదక ఇంధనం వనరులను కూడా దీనికి అనుసంధానం చేస్తారు. రసాయన పరిశ్రమలకు అత్యవసరమైన నీటి సరఫరా కోసం ఏలూరు కాలువ ఉండనే ఉంది. ఫార్మా ఎకో సిస్టమ్:- ఈ ప్రాంతానికి సమీపంలోనే ఉన్న హెటెరో దివిస్ ల్యాబ్స్, లాల్స్ ల్యాబ్స్ వంటి ప్రముఖ ఫార్మా కంపెనీలు ఇప్పటికే ఉన్నాయి. ఇవి ఈ బల్క్ డ్రగ్స్ పార్క్‌లో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు. నక్కపల్లి ప్రాజెక్ట్ ఖర్చు ?1,876.66 కోట్లుగా అంచనాలు వేస్తున్నారు. జనవరి 2024లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం ?1000 కోట్ల గ్రాంట్ అందిస్తోంది, మార్చి 2023లో మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ ?225 కోట్లు విడుదల కూడా చేసింది. ఈ బీపీడీ మూడు ప్యాకేజీలుగా విభజించారు. వాటికి టెండర్లు పిలిచారు. వర్క్ నడుస్తున్నాయి. ప్యాకేజీ 1లో రోడ్లు, డ్రైన్లు, సరిహద్దు గోడలు, గ్రీన్ ఏరియా డెవలప్‌మెంట్, నీటి సరఫరా, రీసైకిల్ వాటర్ సరఫరా, వేస్ట్ వాటర్ సిస్టమ్, పవర్ సప్లై, ఎమర్జెన్సీ, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, ట్రక్ టెర్మినల్స్, మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వంటి పనులు ఉంటాయి. ప్యాకేజీ 2లో కామన్ ఎఫ్లియెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్, మోరిన్ అవుట్‌ఫాల్ సిస్టమ్ ఈ పనులు వ్యర్థ జలాలు శుద్ధి చేసి పర్యావరణానికి హాని కలగకుండా చూస్తారు. ప్యాకేజీ 3లో స్టీమ్ జనరేషన్, డిస్ట్రిబ్యూషన్, కామన్ సాల్వెంట్ రికవరీ సిస్టమ్ పనులు పూర్తి చేస్తారు. శరవేగంగా పనులు ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎనహెచ్ 16 నుంచి ఎన్ఐఏకు 4.5 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ రోడ్ నిర్మాణాన్ని ప్రారంభించింది. పార్క్ కోసం సేకరించిన రెండు వేల ఎకరాల భూమి మొత్తం ఏపీఐఐసీ ఆధీనంలో ఉంది. భవిష్యత్ విస్తరణ కోసం అదనంగా 723.2 ఎకరాలు కేటాయించారు. ఇందులో పరిశ్రమలకు 1900 ఎకరాలను కేటాయిస్తారు. సౌకర్యాల కోసం 70 ఎకరాలు ఇస్తారు. పార్కింగ్, లాజిస్టిక్ అవసరాల కోసం 120 ఎకరాలు, మిగిలిన భూమిని యుటిలిటీలు, ఓపెన్ స్పేస్, వాటర్ బాడీ, గ్రీన్ బెల్ట్, రోడ్ల కోసం కేటాయిస్తారు. మొత్తం సేకరించిన భూమిలో కేవలం 57.90 శాతం విక్రయించడానికి వీలుగా ఉంటే మిగిలిన ప్రాంతాన్ని యుటిలీలు, ఓపెన్ స్పేస్, రోడ్లకు కేటాయిస్తారు. బల్క్ డ్రగ్ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు అందించి ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులను ఆకర్షించడం దీని ముఖ్య ఉద్దేశం. ఇక్కడ పెట్టుబడిదారులు కోర్ ఉత్పత్తిపై దృష్టి పెడతారు. ఇది పెట్టుబడి, ఆపరేటింగ్ ఖర్చును 15–20 శాతం వరకు తగ్గిస్తుంది.

# వైసీపీ నేతల మధ్య గ్యాప్



విజయవాడ, అక్టోబరు 27 వైసీపీ అధినేత జగన్ కు పార్టీల నేతల మధ్య గ్యాప్ ఉన్నట్లు కనిపిస్తుంది. వారి మధ్య సరైన అవగాహన ఉన్నట్లు కనిపించడం లేదు. విశాఖ గూగుల్ డేటా సెంటర్ విషయంలో ఈ విషయం మరొకసారి స్పష్టమయింది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన అవగాహన ఒప్పందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుదుర్చుకున్నారు. కానీ విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం కుదుర్చుకున్న వెంటనే వైసీపీ ఉత్తరాంధ్ర నేతలు మండిపడ్డారు. డేటా సెంటర్ తో ఉపయోగాలు లేవని, పర్యావరణానికి ముప్పు అని వైసీపీ నేతలు ప్రకటించారు. అదే సమయంలో నీరు,విద్యుత్తు అధికంగా వినియోగమవుతుందని చెప్పుకొచ్చారు.. అయితే వైఎస్ జగన్ రెండు రోజుల క్రితం మీడియా సమావేశంలో గూగుల్ డేటా సెంటర్ వల్ల ఉపయోగాలను పూసగుచ్చినట్లు చెప్పారు. గూగుల్ డేటా సెంటర్ వల్ల భవిష్యత్ లో అనేక ఉపయోగాలున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, క్వాంటమ్ వ్యాలీకి ఈ డేటా సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని జగన్ చెప్పారు. డేటా సెంటర్ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని చెప్పుకొచ్చారు. డేటా సెంటర్ వల్ల వచ్చే ఉపాధి అవకాశాలు తక్కువని అన్నారు. భవిష్యత్ లో జరిగే మార్పునకు డేటా సెంటర్ ముఖ్య భూమిక అని జగన్ అన్నారు. రిక్రియేషన్ సెంటర్, ఐటీ పార్క్, స్కిల్ సెంటర్ పెట్టాలని నాడు అదానీతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని జగన్ తెలిపారు. దీంతో వైసీపీ నేతలు డేటా సెంటర్ పై ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు గాలిలో తేలిపోయినట్లయింది. డేటా సెంటర్ ఏర్పాటు ప్రకటనను ప్రభుత్వం చేసిన వెంటనే హడావిడిగా వచ్చిన వైసీపీ నేతలు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టడమే పనిగా పెట్టుకున్నారు. అంతే తప్ప దాని వల్ల ఉపయోగాలను గురించి కనీసం ఆరా తీసే ప్రయత్నం చేయలేదు. గత ప్రభుత్వంలో ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన గుడివాడ అమర్నాథ్ సయితం విమర్శలకు దిగారు. బొత్స సత్యనారాయణ వంటి సీనియర్ నేతలు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టారు. డేటా సెంటర్ ను అమరావతిలో పెట్టుకోవచ్చు కదా? అని కూడా ప్రశ్నించారు. జగన్ విదేశాల నుంచి వచ్చి వైసీపీ నేతల ఆరోపణలకు విలువ లేకుండా చేశారు. దీంతో వైసీపీ అధినేతకు, నేతలకు మధ్య గ్యాప్ ఉందన్న విషయం మరోసారి బయటపడింది.


# అమరావతికి చట్టభద్రత...

గుంటూరు, అక్టోబరు 27, ఏ రాజకీయ పార్టీకైనా ప్రజాభిప్రాయమే ఫైనల్. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా వెళితే ప్రతికూల ఫలితాలు తప్పవు. అయితే ఈ విషయంలో వెనక్కి తగ్గిన వారే ప్రజల మధ్య నిలబడగలరు. కానీ ఈ విషయంలో ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మొండిగా ముందుకు వెళుతున్నారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా అమరావతి రాజధాని నిర్మాణం పై ఆయన అభిప్రాయం మారలేదు. ఇటీవల ప్రెస్ మీట్ లో అమరావతిపై విముఖత చూపేలా మాట్లాడారు. ఇక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు ఆ పార్టీ అనుకూల మీడియా, సోషల్ మీడియా గురించి చెప్పనవసరం లేదు. పేర్ని నాని లాంటి వ్యక్తి అయితే అమరావతిని ఉద్దేశించి చాలా తేలిగ్గా మాట్లాడారు. అమరావతి మునిగిపోతుందని ఒకరు.. అక్కడ పెట్టుబడి పెట్టడం వేస్ట్ అన్నట్టు మాట్లాడారు. చివరకు వైసిపి గెలిచిన జగన్ అమరావతి నుంచి పాలన సాగిస్తారన్న సకల శాఖ మంత్రి సజ్జలకు సైతం జగన్ క్లాస్ పీకినట్లు వార్తలు వచ్చాయి. అమరావతి రాజధానిపై నాడు జగన్ సర్కార్ వ్యవహరించిన తీరు కూడా మొన్నటి ఓటమికి ఒక కారణం. కానీ దాని నుంచి గుణపాఠాలు నేర్చుకోలేదు జగన్మోహన్ రెడ్డి. 2014, 2019 ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే ఆ రెండుసార్లుతో పోల్చుకుంటే 2024 ఎన్నికల్లో బిజెపికి వచ్చిన స్థానాలు చాలా తక్కువ. దానికి కారణం లేకపోలేదు. వ్యవసాయానికి సంబంధించి మూడు సాగు చట్టాలను తీసుకొచ్చారు ప్రధాని నరేంద్ర మోడీ. దేశవ్యాప్తంగా దీనిపై రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. ప్రజల అసంతృప్తిని గమనించారు నరేంద్ర మోడీ. తాను ప్రవేశపెట్టిన సాగు చట్టాలపై ప్రజలకు అర్థమయ్యేలా చెప్పలేకపోయామని.. అందుకే వాటిని రద్దు చేస్తున్నట్లు చెప్పి వెనక్కి తగ్గారు ప్రధాని మోదీ. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఎప్పుడైతే సాగు చట్టాలను వెనక్కి తీసుకున్నారు కొంత సానుకూలత గా మార్చుకోండి బిజెపి. ఆ సాగు చట్టాలను వెనక్కి తీసుకోకుంటే మాత్రం బిజెపికి భారీ మూల్యం తప్పదుఅయితే మొన్నటి ఎన్నికల్లో జగన్ మూడు రాజధానుల నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకించారు. అయినా సరే వైసీపీ అమరావతిపై విషం చిమ్మడం మానలేదు. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం సైతం స్పష్టమైన సంకేతాలు పంపగలిగింది. ఇకమీదట అమరావతి రాజధానిని కదిలించలేరని తన చర్యల ద్వారా చెప్పింది. ఏకంగా కేంద్ర ప్రభుత్వంలో కీలకమైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ప్రధాన కార్యాలయాన్ని అమరావతిలో నిర్మించాలని భావిస్తోంది. నాలుగు ఎకరాల భూమిని అమరావతిలో కొనుగోలు చేసింది. 12 కోట్ల రూపాయలు వెచ్చించి ఏపీ ప్రభుత్వం నుంచి ఆ భూమిని కొనుగోలు చేసింది రిజర్వ్ బ్యాంక్. అన్ని ఆలోచించి రిజర్వ్ బ్యాంక్ ఈ నిర్ణయానికి వచ్చింది. కచ్చితంగా అమరావతిని కేంద్రం చట్టబద్ధత చేస్తుందని తెలిసి ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. రిజర్వ్ బ్యాంక్ పరిధిలో పనిచేసే 12 ప్రాంతీయ బ్యాంకుల సైతం తమ ప్రధాన కార్యాలయాలను నిర్మించనున్నాయి. ఈ నెల 28న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఈ కార్యాలయ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. కేంద్రం నుంచి అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే ఈ ఆర్థిక రంగ బ్యాంకింగ్ సంస్థల ఏర్పాటు జరుగుతుంది.

# పొలాల్లోకి దూసుకెళ్లిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు...

## తప్పిన పెనుప్రమాదం

ఒంగోలుప్రకాశం జిల్లా మార్కాపురం ? కుంట మధ్య ఆదివారం రాత్రి ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదం నుంచి తప్పించుకుంది. మార్కాపురం నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు కొట్టాలపల్లి గ్రామ మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి పొలాల్లోకి దూసుకెళ్లింది. బస్సులో ఉన్న ఎనిమిది మంది ప్రయాణికులు ఆందోళనకు గురైయారు. డ్రైవర్ సకాలంలో బ్రేక్ వేయడంతో పెను ప్రమాదం తప్పింది. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.



# కాల్చిన మొక్కజొన్న తింటున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి.



వర్షాకాలంలో వేడివేడి కాల్చిన మొక్కజొన్న తినడం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది కదా! కానీ, దీని వెనుక దాగి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు మీకు తెలుసా? కాల్చిన మొక్కజొన్నలో పుష్కలంగా ఉండే పోషకాలు మన శరీరానికి ఎన్నో మేలు చేస్తాయి. ఇది పౌష్టికమైన ఆహారంగా మాత్రమే కాకుండా, రుచికరమైన తినుబండారంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఇది విటమిన్లు, ఖనిజాల కలయికతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. 1. అధిక మోతాదులో ఫైబర్ కాల్చిన మొక్కజొన్నలో మేలైన పీచ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపడంలో కూడా ఇది సహాయపడుతుంది. దీనిలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను నివారిస్తుంది. “పొట్టు మినపప్పును పక్కన పెట్టేస్తున్నారా? అయితే ఎంత నష్టపోతున్నారో తెలుసా?” 2. హృదయ ఆరోగ్యానికి మేలు ఇందులో ఉండే మంచి కొవ్వులు, ఫైటోన్యూట్రియెంట్లు రక్తనాళాల కాఠిన్యాన్ని తగ్గిస్తాయి. ఇది హృదయ సంబంధ సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. మొక్కజొన్నలో ఉన్న సహజ కార్బోహైడ్రేట్లు శరీరానికి వెంటనే శక్తిని అందిస్తాయి. ఇది ప్రత్యేకంగా శారీరకంగా శ్రమ చేసే వారికి ఎంతో ఉపయోగకరం. 3. యాంటీ ఆక్సిడెంట్లు మొక్కజొన్నలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి, వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తాయి. చర్మానికి ఆరోగ్యకరమైన కాంతి అందించడంలో కూడా ఇది సహాయపడుతుంది. కాల్చిన మొక్కజొన్నలో కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉన్నాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. 4. రోగ నిరోధక శక్తి పెంపు కాల్చిన మొక్కజొన్నలో విటమిన్ సి (ఎతిబిజీఎతిని అ) ఎక్కువగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలపరచడంలో సహాయపడుతుంది. దీనిలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. షుగర్ రోగులు దీన్ని మితంగా తీసుకుంటే లాభపడతారు. “పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?”వారి గుడిలో గందరగోళం సృష్టించిన దుండగులు.. కఠినంగా శిక్షించాలని డిమాండ్ ।ానివతినిటతిజీ 5. బరువును అదుపులోకి కాల్చిన మొక్కజొన్నలో తక్కువ కేలరీలు ఉంటాయి. ఇది పొట్ట నిండిన భావనను కలిగిస్తే, బరువు తగ్గే ప్రణాళికలో ఉన్నవారికి ఇది సరైన ఆహారంగా మారుతుంది. అయితే వీటిని మితంగానే తీసుకోవడం ఆరోగ్యకరం. కానీ కొన్నిసార్లు మొక్కజొన్న తిన్నప్పుడు పీచు మోతాదుతో జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. కాల్చిన మొక్కజొన్న పౌష్టిక విలువలతో నిండిపోయి ఉంటుంది. ఇది ఆరోగ్యం మెరుగుపరచడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జ్యూసులు, స్నాక్స్ స్థానంలో కాల్చిన మొక్కజొన్నను తీసుకోవడం మీ ఆరోగ్యానికి ఉత్తమ ఎంపిక. మొక్కజొన్నను పిండి చేసి, దోసెలు, ఇడ్లీలు తయారు చేయవచ్చు.

# పొట్టు మినపప్పును పక్కన పెట్టేస్తున్నారా? అయితే ఎంత నష్టపోతున్నారో తెలుసా?


పొట్టు మినపప్పు, అనగా గింజ తొక్కు తొలగించకుండా ఉంచిన మినపప్పు. ఈ పొట్టు మినపప్పు కు భారతీయ ఆహారంలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ఇది ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే పప్పులలో ఒకటిగా గుర్తించబడింది. పప్పుల శ్రేణిలో రుచికరమైన వంటకాలకు ఇది వాడుతారు. ఇది పోషక పదార్థాల్లో సమృద్ధిగా ఉండి ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయప డుతుంది. సంప్రదాయ వంటకాలల ో దీనికి విశేష స్థానం ఉంది. పొట్టు మినపప్పులో ఉండే పోషకాలు శరీర కండరాల అభివృద్ధి కోసం అత్యవసరమైన ప్రోటీన్లు సమృద్ధిగా ఉన్నాయి. జీర్ణశక్తి కోసం దీనిలో ఉన్న ఆహార ఫైబర్ ఉపయోగ ́పడుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీనిలో ఉండే క్యాల్షియం, మెగ్నీషియం, ఎముకల ఆరోగ్యానికి పెంపో ందిస్తాం ఖ.ముఖ్యంగా ః విటమిన్లు, శక్తిని అందించడంలో, మెదడు కార్యకలాపాలను పెంపొం దించడ ́ంలో తొడ్పడతాయి. గాల్‌బ్లాడర్‌లో స్టోన్స్ ఎందుకు ఏర్పడతాయి..? సర్జరీ తప్పనిసరా..?” పొట్టు మినపప్పు ప్రయోజనాలు 1. జీర్ణశక్తి మెరుగుదల పొట్టు మినపప్పులో ఫైబర్ అధికంగా ఉండడం వలన జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేస్తుంది. పేగుల్లో వ్యర్థాలను సులభంగా బయటకు పంపే విధంగా ఇది సహాయపడుతుంది. 2. రక్తహీనత నివారణ ఐరన్ అధికంగా ఉండటం వలన రక్తహీనత సమస్యతో బాధపడే వారికి ఇది మంచిదిగా పనిచేస్తుంది. గర్భిణీ స్త్రీలు కూడా దీనిని తీసుకోవడం వల్ల ఉపయోగాలు పొందవచ్చు. 3. శక్తి పెంపొందిస్తుంది. ప్రోటీన్ ఎక్కువగా ఉండడం వలన శక్తి వినియోగానికి, కండరాల బలవృద్ధికి ఉపయోగపడుతుంది. క్రమం తప్పకుండా పొట్టు మినపప్పు వాడటం వలన శరీరం శక్తివంతంగా ఉంటుంది. “దోసకాయ తింటున్నారా? అయితే ఇవి తెలుసుకోండి!” 4. చర్మ ఆరోగ్యం పొట్టు మినపప్పులో ఉండే పోషకాల వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది చర్మ కణాల పునరుద్ధరణకు సహాయపడుతుంది. ఇందులో ఉన్న కల్షియం, ఫాస్పరస్



వంటి ఖనిజాలు ఎముకల పటుత్వానికి పెంపొందిస్తాయి. 5. రక్తపోటు నియంత్రణ పొట్టు మినపప్పులో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అంతే కాకుండా పొట్టు మినపప్పులో ఉండే బి-విటమిన్లు , ఇతర ఖనిజాలు మెదడు ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఇది మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. 6. హృదయ ఆరోగ్యం ఫైబర్ అధికంగా ఉండటం వలన పొట్టు మినపప్పు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది హృదయ సంబంధిత వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. “మతిమరుపును తగ్గించే ఆయుర్వేద మూలికలు.. తరచూ తీసుకుంటే..?” ఎలా వాడాలి. పొట్టు మినపప్పును గారెలు, దోశలు వంటి వంటకాలలో వాడవచ్చు. రోజువారీ భోజనంలో చిన్న పరిమాణంలో తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే పొట్టు మినపప్పు వల్ల కలిగే నష్టాలు కూడా ఉన్నాయి. కొంతమందికి పొట్టు మినపప్పు జీర్ణించుకోవడం కష్టంగా ఉంటుంది. మరికొందరికి అలర్జీ కలిగించవచ్చు. ఏది ఏమైనా గాని క్రమం తప్పకుండా పొట్టు మినపప్పును ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

# మొటిమలు గిల్లుతున్నారా..?అయితే జరిగేది ఇదే..!

మొటిమలు అనేది చర్మంపై ఏర్పడే చిన్న చిన్న గుండ్రని గడ్డలు. ఇవి చాలా సాధారణమైన చర్మ సమస్య.మొటిమలు ఎందుకు వస్తాయి?మొటిమలు చర్మంపై ఉన్న చిన్న రంధ్రాలు (రోమ కుదుళ్ళు) మూసుకుపోయినప్పుడు ఏర్పడతాయి. ఈ రంధ్రాలలో సేబం అనే నూనె ఉత్పత్తి అవుతుంది. అదనపు సేబం మరియు చనిపోయిన చర్మ కణాలు కలిసి రంధ్రాలను మూసివేస్తాయి. ఈ మూసుకుపోయిన రంధ్రాలలో బ్యాక్టీరియా పెరిగి, మొటిమలు ఏర్పడతాయి. అవి ఎంత బాధించినా వాటిని గిల్లడం మంచిది కాదు. ఎందుకంటే మొటిమలు గిల్లితే చాలా సమస్యలు వస్తాయి. మొటిమలు గిల్లడం వల్ల వచ్చే నష్టాలు: మొటిమలు గిల్లితే చర్మం లోపలికి బ్యాక్టీరియా వెళ్లి ఇన్ఫెక్షన్ అవుతుంది. దీంతో మొటిమలు మరింత పెరిగి, నొప్పి ఎక్కువగా



అవుతుంది.మొటిమలు గిల్లితే మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు కొన్నిసార్లు శాశ్వతంగా ఉండిపోతాయి.మొటిమలను గిల్లితే చర్మం లోపల జలుబు గడ్డలు ఏర్పడతాయి. ఇవి తొలగించడం కష్టం.మొటిమలు గిల్లితే మొటిమల సంఖ్య పెరుగుతుంది. ఇది మొటిమల సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.మొటిమలు గిల్లితే చర్మం మీద చిన్న చిన్న గుంటలు ఏర్పడతాయి. ఇవి చర్మాన్ని ముడతలు పడేలా చేస్తాయి.మొటిమలు వల్ల ఇప్పటికే ఆత్మవిశ్వాసం తగ్గి ఉంటుంది. వాటిని గిల్లితే మరింత బాధపడతారు. “ లోదుస్తులు ధరించి పడుకుంటే అంతే సంగతి..!” మొటిమలను ఎలా నిర్వహించాలి? రోజుకు రెండుసార్లు మంచి ఫేస్ వాష్‌తో ముఖం కడుక్కోవాలి.చాక్లెట్లు, కొవ్వు ఆహారం, ఫాస్ట్ ఫుడ్ తినడం తగ్గించాలి.నీరు శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపిస్తుంది.ఎండలో వెళ్ళేటప్పుడు సన్‌స్క్రీన్ వాడాలి.తగినంత నిద్ర చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.మొటిమల సమస్య తీవ్రంగా ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలి.మొటిమలు గిల్లడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. బదులుగా చాలా నష్టాలు వస్తాయి. కాబట్టి మొటిమలను గిల్లకుండా ఉండటానికి ప్రయత్నించాలి.


# చికెన్ పచ్చడి తింటున్నారా..?



చికెన్ పచ్చడి అంటే తెలుగు వారికి పండుగే! రుచికరమైన చికెన్ ముక్కలు, వేడి మసాలాల కలయిక, ఇంకొంచెం పులుపు – ఇదంతా కలిసి ఒక అద్భుతమైన రుచిని కలిగిస్తుంది. అన్నం, రోటీతో పాటు, ఇది ఎలాంటి భోజనానికి అయినా ఒక అద్భుతమైన అనుబంధం. అంతేకాకుండా, ఇది చాలా రోజులు నిల్వ ఉంటుంది కాబట్టి, ముందుగానే తయారు చేసి పెట్టుకోవచ్చు.అయితే చికెన్ పచ్చడి వల్ల కొన్ని ఆరోగ్య నష్టాలు కూడా ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. చికెన్ పచ్చడి తినడం వల్ల వచ్చే నష్టాలు: చికెన్ పచ్చడిలో ఉండే నూనె, మాంసం వల్ల కేలరీలు అధికంగా ఉంటాయి. దీనిని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు పెరిగి, బరువు పెరగడానికి దారితీస్తుంది.చికెన్ పచ్చడిలో ఉండే మసాలాలు కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. ముఖ్యంగా, అజీర్ణం, గ్యాస్, అల్సర్ వంటి సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలి.కొంతమందికి చికెన్ లేదా మసాలాలకు అలర్జీ ఉండవచ్చు. అలాంటి వారు చికెన్ పచ్చడిని తీసుకోవడం వల్ల చర్మం దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎదుర్కోవచ్చు.చికెన్ పచ్చడిలో ఉప్పు అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచి, హృదయ సంబంధమైన సమస్యలకు దారితీయవచ్చు. చికెన్ పచ్చడిలో ఉండే కొవ్వు కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఇది గుండె జబ్బులు రావడానికి ప్రధాన కారణం. “ఊఎటవతీజీఎజీట: పుట్ట గొడుగుల బిర్యానీలో చికెన్ ముక్కలు..!” జాగ్రత్తలు: పరిమితంగా తీసుకోవాలి: చికెన్ పచ్చడిని పరిమితంగా, వారానికి కొన్ని సార్లు మాత్రమే తీసుకోవాలి.చికెన్ పచ్చడి తయారు చేసేటప్పుడు తక్కువ కొవ్వు గల చికెన్ ఉపయోగించడం మంచిది. ఉప్పును తక్కువగా వాడితే రక్తపోటు సమస్య తగ్గుతుంది.మసాలాలను తక్కువగా వాడితే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. చికెన్ లేదా మసాలాలకు అలర్జీ ఉన్నవారు చికెన్ పచ్చడిని తీసుకోకూడదు. ముగింపు: చికెన్ పచ్చడి ఒక రుచికరమైన వంటకం అయినప్పటికీ, దీనిని అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. కాబట్టి, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం చికెన్ పచ్చడిని పరిమితంగా తీసుకోవడం మంచిది. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, మీరు తప్పకుండా మీ వైద్యుడిని సంప్రదించాలి.

# వారానికి రెండుసార్లు కన్నా ఎక్కువ తలస్నానం చేస్తున్నారా..?

తరచూ తలస్నానం చేయడం వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే అతిగా తలస్నానం చేయడం వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. తరచూ తలస్నానం చేయడం వల్ల కలిగే నష్టాలు: జుట్టు పొడిగా మారడం: తరచూ షాంపూ వాడటం వల్ల జుట్టులోని సహజ నూనెలు తొలగిపోయి జుట్టు పొడిగా, గరుకుగా మారుతుంది. జుట్టు రాలడం: అతిగా తలస్నానం చేయడం వల్ల జుట్టు రూట్స్ బలహీనపడి జుట్టు రాలడం పెరుగుతుంది. తల చర్మం సమస్యలు: తరచూ షాంపూ వాడటం వల్ల తల చర్మం పొడిబారడం, దురద, మొటిమలు వంటి సమస్యలు తలెత్తుతాయి. “ చికెన్ పచ్చడి తింటున్నారా..?” జుట్టు రంగు మారడం: కొంతమందిలో తరచూ తలస్నానం చేయడం వల్ల జుట్టు త్వరగా తెల్లబడే అవకాశం ఉంది. జుట్టుకు ప్రకాశం తగ్గడం: జుట్టులోని సహజ నూనెలు తొలగిపోవడం వల్ల జుట్టుకు ప్రకాశం తగ్గి మందంగా కనిపిస్తుంది. ఎంత తరచుగా తలస్నానం చేయాలి? జుట్టు రకం: జుట్టు పొడిగా ఉంటే వారానికి రెండు సార్లు, జిడ్డుగా ఉంటే వారానికి మూడు సార్లు తలస్నానం చేయడం సరిపోతుంది. వాతావరణం: వేసవి కాలంలో ఎక్కువగా చెమట పడుతున్నప్పుడు తరచూ తలస్నానం చేయవచ్చు. వ్యాయామం: వ్యాయామం చేసిన తర్వాత తలస్నానం చేయడం మంచిది. ముఖ్యమైన విషయాలు: షాంపూ ఎంపిక: మీ జుట్టు రకానికి తగిన షాంపూను ఎంచుకోవడం ముఖ్యం. నీటి ఉష్ణోగ్రత: వెచ్చని నీటితో తలస్నానం చేయడం మంచిది. చల్లటి నీటితో లేదా వేడి నీటితో తలస్నానం చేయడం వల్ల జుట్టుకు హాని కలుగుతుంది. కండీషనర్ వాడకం: ప్రతిసారి తలస్నానం చేసిన తర్వాత కండీషనర్ వాడటం మంచిది. నూనె మర్దన: వారానికి ఒకసారి నూనె మర్దన చేయడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ముగింపు: తలస్నానం చేయడం చాలా ముఖ్యం అయినప్పటికీ, అతిగా చేయడం వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి మీ జుట్టు రకం మరియు వాతావరణాన్ని బట్టి తలస్నానం చేయడం మంచిది. “ఎవజీబీబిఎ బితిజూబ: ఈ పండ్లు తింటే వయస్సు గుర్తించలేనంత యవ్వనంగా.. నిత్య నూతనంగా..” ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా సమస్య ఉంటే తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించండి.



# వీరింట 64రోజులు అదృష్టలక్ష్మి తాండవం ఖాయం చేసిన బుధుడు!

నవగ్రహాల్లో బుధ గ్రహానికి ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. గ్రహాల రాకుమారుడు గా చెప్పే బుధుడు అత్యంత శక్తివంతమైన గ్రహం. ప్రస్తుతం వృశ్చిక రాశిలో కొనసాగుతున్న బుధుడు జనవరి 4వ తేదీ వరకు వృశ్చిక రాశిలోనే సంచారం చేస్తూ కొన్ని రాశుల వారికి అఖండ ధన యోగాన్ని వరంగా ఇస్తున్నాడు. 64 రోజులు బుధ సంచారం సహజంగా ఏ రాశిలో అయినా మూడు వారాలకు మించి సంచరించని బుధుడు ఈసారి వృశ్చిక రాశిలో 64 రోజులు పాటు సంచారం చేస్తున్నాడు. దీంతో కొన్ని రాశుల వారికి ఊహించని ప్రయోజనాలను ఆర్థిక లాభాలను కలిగిస్తున్నాడు . జనవరి నాలుగో తేదీ వరకు బుధ సంచారంతో అదృష్టం కలిసి వచ్చే ఆ రాశులు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. “కొత్త సంవత్సరంలో పులి పంజాను చీల్చి కోటీశ్వరులయ్యే రాశులు వీరే” వృషభరాశి వృషభ రాశి వారికి వృశ్చిక రాశిలో బుధ గ్రహ సంచారం కలిసివస్తుంది. జనవరి 4వ తేదీ లోపు వృషభ రాశి వారికి శుభ ఫలితాలు రానున్నాయి. ఆర్థిక సమస్యల నుంచి విముక్తి లభించడమే కాకుండా వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో పురోగతి కనిపిస్తుంది. పెళ్ళికాని వారికి వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. కర్కాటక రాశి కర్కాటక రాశి వారికి వృశ్చిక రాశిలో బుధ సంచారం అదృష్టాన్ని ఇస్తుంది. కర్కాటక రాశి జాతకులకు ఆస్తి, గృహ సంబంధిత విషయాలలో వివాదాలు పరిష్కారం అవుతాయి. వర్తక వ్యాపారాలు చేసే వారికి ఆర్థిక లాభాలు వస్తాయి. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. కొత్త వ్యక్తులతో పరిచయాలు మీకు మంచి ఫలితాలను ఇస్తాయి. ఉద్యోగ జీవితం ప్రయోజనకరంగా ఉంటుంది.



# సినిమా



## శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

## రాజమౌళి-మహేశ్ బాబుల మూవీ

### మ్యూజిక్ సెషన్ మొదలయ్యిందన్న కాలభైరవ


ఎస్ఎస్ఎంబి 29 ప్రస్తుతం భారతీయ సినీ ఇండస్ట్రీలో క్రేజీ ప్రాజెక్ట్. మహేశ్‌బాబు కథానాయకుడిగా అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీకి సంబంధించి ఎప్పుడెప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు కాల భైరవ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆయన స్వరాలు సమకూర్చిన 'మోగ్లీ' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించి అప్‌డేట్‌ను ఇచ్చారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి సంగీత కార్యక్రమాలు మొదలైనట్లు తెలిపారు. నాన్నగారి సినిమాల్లో వర్క్ ఉంటే, కచ్చితంగా చెబుతారు. ముఖ్యంగా రికార్డింగ్ సెషన్స్‌కు వెళ్తా. ఎస్ఎస్ఎంబి 29కు సంబంధించి కూడా మ్యూజిక్ పనులు ఇటీవల మొదలయ్యాయి. నేను కూడా అందులో భాగమయ్యా అని అన్నారు. దీంతో మహేశ్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ మూవీకి సంబంధించి అసలైన అప్‌డేట్ నవంబరులో రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టైటిల్‌ను వెల్లడించడంతో పాటు, ఓ వీడియోను కూడా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులను కూడా పూర్తి చేశారట. హైదరాబాద్ వేదికగా ప్రెస్‌మీట్ లేదా ఈవెంట్‌ను నిర్వహించి వీడియోను విడుదల చేయనున్నారు. అప్పుడే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం అనువైన వేదిక కోసం చిత్ర బృందం శోధన మొదలు పెట్టింది. నెలాఖరులోగా దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. వారణాశి నేపథ్యంగా సాగే కథతో రాజమౌళి దీన్ని తీర్చిదిద్దుతున్నారు.






## నవంబర్ 5న రాజాసాహెబ్ ఫస్ట్ సింగిల్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన రాజాసాబ్ ఫస్ట్ గ్లిమ్స్, ట్రైలర్ కు భారీ స్పందన వచ్చింది. రెబల్ స్టార్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని సంగీత దర్శకుడు తమన్ ఆ మధ్య హింట్ ఇచ్చాడు కానీ ఎటువంటి అప్డేట్ ఇవ్వకుండా జస్ట్ పోస్టర్ తో సరిపెట్టారు మేకర్స్. దాంతో ఫ్యాన్స్ కాస్త డిజప్పాయింట్ అయ్యారు. కనీసం ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఎప్పుడు ఉంటుందని డేట్ కూడా చెప్పలేదని సోషల్ మీడియాలో కామెంట్స్ చేసారు. తాజాగా పీపుల్స్ మీడియా నిర్మించిన మరో సినిమా మోగ్లీ ఫస్ట్ సింగిల్ లాంచ్ లో నిర్మాత విశ్వప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ' రాజసాబ్ ఫస్ట్ సింగిల్ ను నవంబరు 5న రిలీజ్ చేస్తాము. అలాగే జనవరి 9న వరల్డ్ వైడ్ గా సినిమా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కు ముందు రాజాసాబ్ సెకండ్ ట్రైలర్ ను రిలీజ్ చేస్తాం' అని అన్నారు. రెబెల్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఫస్ట్ సింగిల్ అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.




## బాలయ్యతో గోపీచంద్ మలినేని మూవీ


### నవంబర్ 7న పూజా కార్యక్రమాలతో మొదలు




బాలయ్యకు వీరసింహ రెడ్డి వంటి సూపర్ హిట్ సినిమాను అందించిన గోపీచంద్ మలినేనితో మరో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. రాయలసీమ నేపథ్యంలో వీరసింహ రెడ్డితో సూపర్ హిట్ ఇచ్చిన గోపీచంద్ మలినేని ఈ సారి సరికొత్త ప్రయోగానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాపై ఇప్పటి నుండి అభిమానుల్లో అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఈ పవర్ఫుల్ కాంబోను అత్యంత భారీ బ్జడెట్ పై వృద్ధి సినిమాస్ బ్యానర్ లో సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఎన్‌బికె111 టైటిల్ తో తెరకెక్కుస్తున్న ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. నవంబరు 7 తారీఖున ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నారు. మాస్ యాక్షన్ అంశాలతో పాటు సినిమా రెండు వేరు వేరు కాలాలకు చెందిన హిస్టారికల్ స్టోరీ అని చరిత్రను.. వర్తమానాన్ని ముడిపెడుతూ ఎపిక్ స్టోరీని రెడీ చేసినట్టు తెలుస్తోంది. ఒకరకంగా టైమ్ ట్రావెల్ లాంటి కథలా ఉంటుందని బాలయ్యను మునుపెన్నడు చూడని విధంగా పవర్ఫుల్ గా ఉండబోతుందట అందుకు తగ్గట్టే దర్శకుడు కొన్ని రోజుల క్రితం మొరాకోలో అనౌన్స్‌మెంట్ షూటింగ్ కూడా ఫినిష్ చేసాడు దర్శకుడు గోపీచంద్. టెక్నికల్ టీమ్ విషయంలోను ఈ సారి ఎక్కడ కంప్రమైజ్ కావడం లేదు మేకర్స్. ఈ సినిమాకు సీనిమాటోగ్రాఫర్ గా కాంతార కు పని చేసిన అర్వింద్ కశ్యప్ ను తీసుకున్నారు. ఇక సంగీత దర్శకుడిగా బాలయ్య ఆస్థాన వాయిద్యుడు తమన్ వర్క్ చేయబోతున్నారు. బాలయ్య కెరీర్ లో ఈ సినిమా బెస్ట్ వర్క్ ఫిల్మ్ అవుతుందని ఈ చిత్ర కథ తెలిసిన కొందరు టాలీవుడ్ సర్కిల్స్ లో చెప్పుకుంటున్నారు.

## ఓటిటిలోకి వచ్చేస్తున్న ఇడ్లికొట్టు

ధనుష్ , నిత్యా మేనన్ జంటగా నటించిన చిత్రం 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబరు 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తన వ్యక్తిత్వం కోసం ఉద్యోగాన్ని వదిలి.. తండ్రి వారసత్వంగా ఇడ్లీ కొట్టు నడిపే సాధారణ వ్యక్తి పాత్రలో ధనుష్ కనిపించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందడం, విజయవంతమైన 'తిరు' తర్వాత ధనుష్, నిత్యామేనన్ కలిసి నటించడంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఆ స్థాయి వినోదాన్ని మాత్రం అందించలేకపోయింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. అక్టోబరు 29వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ఓటీటీ సంస్థ పోస్టర్‌ను పంచుకుంది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా? శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది? మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి? మీరాతో అతని పెళ్లి జరిగిందా? అన్నది చిత్ర కథ.



# ఆర్టీసీ బస్సు ఢీకొని మున్సిపల్ కార్మికురాలు మృతి




బోధన్(విజయసారథి): ఆర్టీసీ బస్సు ఢీకొని మున్సిపల్ కార్మికురాలు మృతి చెందింది.బోధన్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న రాజం నాగమణి సోమవారం ఉదయం విధి నిర్వహణలో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్లు శుభ్రం చేస్తున్న సమయంలో సంగారెడ్డి డిపోకు చెందిన బస్సు బోధన్ నుండి బాన్సువాడ వైపు వెళ్తుండగా మున్సిపల్ కార్మికురాలిని ఢీ కొట్టింది. దాంతో రాజమణికి తీవ్ర గాయాలయ్యాయి కాలు నుజ్జు నుజ్జు అయింది వెంటనే స్థానికులు స్పందించి బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఆమెను మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే ఆమె మృతి చెందింది.ఈ ఘటనతో మున్సిపల్ కార్మికులు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, ఆవేదన వ్యక్తం చేశారు. మృతురాలికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నవోదయం 2.0 ద్వారా కర్నూలు జిల్లాను సారా రహిత జిల్లాగా కర్నూలు

**నాటు సారా తయారీ మానిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధుల కల్పన**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

.కర్నూలు(విజయసారథి):నవోదయం 2.0 ద్వారా కర్నూలు జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 లో భాగంగా కర్నూలు నగరం బంగారు పేట కు చెందిన నాటు సారా తయారీని మానుకున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధుల కల్పన లో భాగంగా ఆటోలను, రూ.20 లక్షల రుణాల కు సంబంధించిన మెగా చెక్ ను జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...కర్నూలు జిల్లాలో మొత్తం 110 నాటు సారా కేంద్రాలను ఎక్సైజ్ శాఖ గుర్తించిందని, వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నాటు సారా వృత్తిని మానుకున్న కుటుంబాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి స్థిరమైన జీవనోపాధి కల్పించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.. కర్నూలు నగరంలోని బంగారు పేట ప్రాంతంలో నాటు సారా వృత్తిపై ఆధారపడి ఉన్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. ఇందులో భాగంగా 10 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల విలువ గల ఆటో లు, చెక్ లను అందచేశామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని, గౌరవప్రదమైన జీవనోపాధి దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంత రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణా రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్, మెప్మా పిడి జి. శ్రీనివాసులు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శృతి, ఎల్డిఎం రామచంద్రరావు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# బాలల దినోత్సవం 2025 పోస్టర్ ను విడుదల

విశాఖపట్నం(విజయసారథి): సోమవారం అల్లూరి విజ్ఞాన కేంద్రం లో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం వినిసి బాలల దినోత్సవం 2025 పోస్టర్ ను విడుదల చేసారు. వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ మరియు ఇన్నర్ విల్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం సంయుక్తంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా వున్న 135 క్లబ్స్ లో బాలల దినోత్సవం 2025 పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆటలు పోటీలు నిర్వహిస్తున్నామని అవి నవంబరు 2 న ప్రారంభం అయి బాలల దినోత్సవం 14 వరకు జరుగుతాయి. క్లబ్ లీడర్స్,వాలంటీర్స్ పిల్లల కోసం అనేక కార్యక్రమాలు ప్లాన్ చేస్తున్నాము అని వినిసి వ్యవస్థాపకులు డా.కె.రమాప్రభ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యం చాలా విలువైనది అది పిల్లలకు అందించడం, పిల్లలు సమిష్టిగా నిర్వహించే కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం వేలాదిమందితో నిర్వహిస్తున్నాము, దీని ద్వారా ఒకే ప్రాంతంలో వున్న పిల్లల మధ్య స్నేహం, పరస్పర సహకారం, సేవా భావం పెరుగుతున్నాయి. దానితో పాటు వారిలో నాయకత్వ లక్షణాలు పెరుగుతున్నాయి. సెలబ్రేటింగ్ ది జాయ్ ఆఫ్ చైల్డ్ హుడ్ అనే నినాదంతో బాలల లో శారీరక, మానసిక ధారుడ్యాన్ని పెంచే క్రీడలు నిర్వహిస్తున్నాము. వయసు వారీగా సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ కి వారి ఆసక్తిని బట్టి విడివిడిగా పోటీలు నిర్వహించడం జరుగుతుంది. బాలల దినోత్సవం పోటీలు నిర్వహించాలనుకునే వారికి బహుమతులు, సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది, వివరాల కోసం 9347205549, 9392993742 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం నుండి ప్రెసిడెంట్ దీప జలోక వైస్ ప్రెసిడెంట్ సునీత,వినిసి నుంచి పిఎన్ మణి, ఆర్ సరోజ పి సతీష్ పాల్గొన్నారు.



# మొంథా తుపాను పట్ల అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

**జీరో క్యాజువాలిటీ ఉండేలా వ్యూహాత్మకంగా వ్యవహరించాలి**

**శిథిల భవనాలు, గోడల విషయంలో ముందస్తు చర్యలు చేపట్టాలి**

**హోర్డింగులు, విరగడానికి అవకాశం ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలి**

**జిల్లా అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్**




విశాఖపట్టణం(విజయసారథి):మొంథా తుపాను పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపాటి దుర్ఘటన కూడా జరగడానికి వీలులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సైక్లోన్ జిల్లా ప్రత్యేకాధికారి, స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ ఆదేశించారు. జీరో క్యాజువాలిటీ ఉండేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని, శిథిల భవనాలు, గోడలను ముందుగానే గుర్తించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. విరిగి పడడానికి అవకాశం ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు. గాలుల తీవ్రతకు హోర్డింగులు కూలిపోయే ప్రమాదం ఉందని, ముందుగానే వాటిని కూడా తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, తుపానుకు ముందు ప్రజలను అప్రమత్తం చేయాలని, తర్వాత యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు. మొంథా తుపాను నేపథ్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తుపాను సన్నద్ధత, తక్షణ స్పందన, సహాయక చర్యలు తదితర అంశాలపై సమీక్షించారు. ప్రమాద నివారణకు, సహాయక చర్యలకు అనుగుణంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.తుపాను తీరం దాటే దిశ మారొచ్చని, మంగళవారం ఉదయం నుంచి గాలుల తీవ్రత మరింత పెరుగుతుందని, అధికారులు అన్ని రకాలుగా సంసిద్ధంగా ఉండాలని అజయ్ జైన్ పేర్కొన్నారు. మ్యాన్ హోల్స్ ను సరిచేయాలని, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంత ప్రజలను రక్షిత భవనాలకు తరలించాలని సూచించారు. అక్కడ అవసరమైన మేరకు తాగునీరు, ఆహారం, చిన్నపిల్లలకు పాలు, మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా ట్యాంకులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా పునరుద్దరణకు తక్షణ చర్యలు చేపట్టే విధంగా ప్రాంతాల వారీగా సిబ్బందిని, యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని ఈపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. ముందుగానే స్తంభాలను, తగిన యంత్రాలను ఆయా ప్రాంతాల్లో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో ప్రజలు ఇబ్బంది పడకుండా, జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. గ్రామాల్లో, అర్బన్ ప్రాంతాల్లో సోలార్ ల్యాంపులు, మొబైల్ ఛార్జింగ్ యూనిట్లను సమకూర్చాలని పేర్కొన్నారు. రైల్వే అధికారులతో మాట్లాడి అన్ని రకాల ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు. నిర్మాణ దశలో ఉన్న భవనాల వద్ద కార్మికులను అప్రమత్తం చేయాలని, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. గాలుల తీవ్రతకు చెట్లు, కొమ్మలు పడిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ కటింగ్ యంత్రాలను, జేసీబీలను, లారీలను, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అజయ్ జైన్ సూచించారు.29న టిఫన్, భోజనం ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలిగంటకు 150 నుంచి 200 కి.మీ. వేగంతో తుపాను 28వ తేదీన తీరం దాటే అవకాశం ఉందని, ఈ ప్రభావంతో చాలా నష్టం వాటిల్ల వచ్చని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగవచ్చని అజయ్ జైన్ పేర్కొన్నారు. కావున 29వ తేదీ ఉదయం, మధ్యాహ్నం నష్టం వాటిల్లిన ప్రాంత ప్రజలకు, తుపాను ప్రభావిత ప్రాంత పౌరులకు అల్పాహారం, భోజనం ప్యాకెట్లను అందించేందుకు యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మందులను కూడా అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. రహదారుల్లో చిక్కుకుపోయే వాహనదారులకు, ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్లలో ఉండేపోయే ప్రయాణికులకు కూడా ఆహారం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. పడిపోయిన విద్యుత్ స్తంభాలను, దెబ్బతిన్న డ్రెయిన్లను డ్రోన్ల సహాయంతో గుర్తించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో ఆహార తయారీకి సంబంధించి ఏర్పాట్లు చేయాలని, ప్యాకెట్లను సిద్దంగా ఉంచుకోవాలని అజయ్ జైన్ అధికారులను ఆదేశించారు.జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉంది : జిల్లా కలెక్టర్సమావేశంలో భాగంగా మొంథా తుపానును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాలుగా సిద్దంగా ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉన్నామన్నారు. తీర ప్రాంత ప్రజలను, అధికారులను అప్రమత్తం చేశామని, మండల, నియోజకవర్గ స్థాయి అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారని చెప్పారు. జిల్లా కేంద్రంతో పాటు, ఆయా మండల కేంద్రాల్లో తుపాను కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశామన్నారు. గోస్తనీ నదీ తీరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మందుగానే ప్రజలను అప్రమత్తం చేశామని, గంభీరం, మేఘాద్రిగెడ్డ జలాయాశాల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు. కొండవాలు ప్రాంతాల్లో సుమారు 12,755 ఇళ్లు ఉన్నాయని, వాటిల్లో 96 ప్రమాదకర పరిస్థితుల్లో ఉండగా, సంబంధిత నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని వివరించారు. సైక్లోన్ షెల్టర్లు 20, పునరావాస కేంద్రాలు 23 ఉన్నాయని వాటిల్లో 9,290 మందిని ఉంచడానికి వీలుగా ఏర్పాట్లు చేశామని, అక్కడ అన్ని రకాల వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ పరిధిలని ఆరు సర్కిళ్లలో అవసరాలకు తగిన విధంగా బియ్యం నిల్వలను ఉంచామని, ఎఫ్.పి. దుకాణాలకు తరలించే ఏర్పాట్లు చేశామని చెప్పారు. టెలీ కమ్యూనికేషన్ సంస్థల ప్రతినిధులను, ఎల్పీజీ పంపిణీదారులను అప్రమత్తం చేశామని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 430 బృందాలు ఉన్నాయని, జేసీబీలు, లారీలు, కటింగ్ యంత్రాలు, పోల్ బిల్డింగ్ యంత్రాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఇవికాకుండా నేవీ, కోస్ట్ గార్డు అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. సముద్ర తీరంలో ఆరు మెకనైజడ్ బోట్లను, నేవీ, కోస్ట్ గార్డ్ పరిధిలో హెలిక్యాప్టర్లను సిద్ధంగా ఉంచామని కలెక్టర్ చెప్పారు.జీవీఎంసీ పరిధిలో ముమ్మర ఏర్పాట్లుజిల్లా యంత్రాంగంతో కలిసి అదనంగా 38 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. 20 క్యూ.ఆర్.టి. (క్విక్ రెస్పాన్స్ టీమ్స్) బృందాలను నియమించామని, ఒక్కో జోన్ పరిధిలో రెండేసి బృందాలు ఉంటాయని చెప్పారు. ప్రతి బృందం జేసీబీ, ట్రిప్పర్, ట్రాక్టర్, ట్రీ కట్టర్, బెయిలింగ్ మెషిన్ కలిగి ఉంటాయని వివరించారు. ఈ విధంగా 29 జేసీబీలు, 82 స్ప్రెయిర్స్, 64 ఫాగింగ్ మెషీన్లు, 26 పవర్ రంపాలు, 2 శక్తిమాన్లు, 15 జనరేటర్లు, 108 కమ్యూనికేషన్ పరికరాలను, అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచుకున్నామని జీవీఎంసీ కమిషనర్ పేర్కొన్నారు.

# తుఫాన్ నేపథ్యంలో ముందస్తు చర్యలు

**ప్రత్తిపాడు టిడిపిఎమ్మెల్యే వరుపులసత్యప్రభ**




కాకినాడ(విజయసారథి):తుఫాన్ ప్రభావం దృష్ట్యా కాకినాడ జిల్లాప్రతిపాడు నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో, అధికారుల సహకారంతో విస్తృత స్థాయిలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. వర్షాలు, ఈదురు గాలుల ప్రభావం వల్ల ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్ తాకిడికి గురయ్యే ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన త్రాగునీరు, నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు అందించేందుకు ట్రాక్టర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. గ్రామాల్లో విద్యుత్ అంతరాయం వచ్చినా త్రాగునీరు అందించడానికి జనరేటర్లు వినియోగించే ఏర్పాట్లు చేశామని తెలిపారు.నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఏర్పాటైన సౌకర్యాలు ఇలా ఉన్నాయి:ప్రత్తిపాడు మండలం: 25 పునరావాస కేంద్రాలు, 14 జెసిబీలు, 19 ట్రాక్టర్లు, 12 జనరేటర్లురౌతులపూడి మండలం: 11 పునరావాస కేంద్రాలు, 8 జెసిబీలు, 5 ట్రాక్టర్లు, 8 జనరేటర్లుఏలేశ్వరం మండలం: 19 పునరావాస కేంద్రాలు, 6 జెసిబీలు, 10 ట్రాక్టర్లు, 8 జనరేటర్లుశంఖవరం మండలం: 9 పునరావాస కేంద్రాలు, 5 జెసిబీలు, 14 ట్రాక్టర్లు, 8 జనరేటర్లుఅదే విధంగా ఏలేరు జలాశయం నుండి 4,500 టీఎంసీల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేసినప్పటికీ, ప్రజలు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నీటి విడుదల నియంత్రితంగా జరుగుతుందని, ఎలాంటి నష్టం జరగదని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు మరియు సౌకర్యాలను ప్రజలు వినియోగించుకోవాలని, అవసరమైతే కంట్రోల్ రూమ్ లను సంప్రదించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.


# తుపాను ముప్పు ప్రాంతాల్లో పరిశీలన

## జాయింట్ కలెక్టర్, ఆర్డీవోల విస్తృత పర్యటనలు

విజయవాడ,అక్టోబర్27:ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్, ఆర్డీవోలు సోమవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ కొండపల్లిలో పర్యటించి.. ముంపు పొంచిఉన్న ప్రాంతాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలో, ట్రక్ టెర్మినల్ వద్ద ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించారు. తిరువూరు ఆర్డీవో కే మాధురితో కలసి తిరువూరులోని భగత్ సింగ్ కాలనీ, గంపలగూడెం పునరావాస కేంద్రం, కట్టలేరు వాగు బ్రిడ్జిని పరిశీలించారు. నందిగామ ఆర్డీవో కే.బాలకృష్ణ జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలోని విలియమ్స్ పేటను, ఊర చెరువును పరిశీలించగా, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య 46వ వార్డులోని దుర్బల భవనాలను, సితార సెంటర్ వద్ద కొండ చరియల ముప్పు ఉన్న ప్రాంతాలలో పర్యటించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తుపానును ఎదుర్కొనేందుకు చేసిన ఏర్పాట్లను అధికారలు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

# మనోబంధు ఫౌండేషన్ పత్రికను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్

నంద్యాల(విజయసారథి):సమాజ సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పవైనవని ఇలాంటి మంచి కార్యక్రమాలకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లు అన్నారు. సోమవారం జిల్లా ఎస్పి, జాయింట్ కలెక్టర్ కార్యాలయాల్లో మనోబంధు ఫౌండేషన్ పత్రికను ఆవిష్కరించారు.×ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "సమాజ సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పవైనవి. ఇలాంటి మంచి కార్యక్రమాలకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి



పర్ల మాట్లాడుతూ మనోబంధు ఫౌండేషన్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా, అలాగే తెలంగాణ ప్రాంతంలో కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీతో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. దేశవ్యాప్తంగా రోడ్ల వెంట, పట్టణాల్లో నిరాధారంగా తిరుగుతున్న మానసిక రోగులను గుర్తించి వారికి సరైన వైద్యసహాయం, పౌష్టికాహారం, యోగా శిక్షణ, పునరావాస సేవలు అందించడం మనోబంధు ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ విధంగా వారు కోలుకున్న తర్వాత, వారిని వారి కుటుంబ సభ్యుల వద్దకు లేదా గుర్తింపు పొందిన వసతిగృహాలలో చేర్చడం ఫౌండేషన్ ధ్యేయమని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి నాగేశ్వరరావు, మేనేజింగ్ కమిటీ సభ్యుడు ఉస్మాన్ భాష, మనోబంధు ఫౌండేషన్ రాయలసీమ రీజనల్ డైరెక్టర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై రాజకీయ విమర్శలకు తావులేదు

**స్పష్టం చేసిన పాలకమండలి**

విజయవాడ,అక్టోబర్27 :విజయవాడ కనకదుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ పరిధిలో ఎలాంటి రాజకీయ విమర్శలు చేయొద్దని పాలకమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాజకీయ పక్షాలు అందరికీ ఇదే కీలక విజ్ఞప్తి చేశారు. ఇంద్రకీలాద్రి ఆలయ ప్రాంగణం పవిత్రమైనదని.. దయచేసి అమ్మవారి ప్రాంగణంలో రాజకీయ ఉపన్యాసాలు, రాజకీయ ఆరోపణలు చేయటం మానుకోవాలని సూచించారు

## పోలీసు (ఓపెన్ హౌస్) ఆయుధాల ప్రదర్శనను పరిశీలించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండటం మంచిది.

పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాల పై విద్యార్థులకు అవగాహన.



కర్నూలు(విజయసారథి):పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కల్గి ఉండటం మంచిదని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతీ ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూఈ కార్యక్రమం ముఖ్యంగా ప్రజల్లో పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంపొందించడం, పోలీసుల కష్టసాధ్యమైన విధులను వివరించడమే లక్ష్యంగా నిర్వహించామన్నారు. పోలీసులు తమ నిత్య జీవితంలో ఎదుర్కొనే సవాళ్లను మరియు వారు ఉపయోగించే ఆయుధాలను నేరుగా చూడగలిగే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కల్పించామన్నారు.ప్రతీ విభాగం తీరుపై అవగాహన కలిగించడం ద్వారా విద్యార్థుల్లో సమాజ సేవ పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశామన్నారు.విద్యార్థులకు ఎఆర్ సిబ్బంది ఆయుధాల వివరాలను తెలియజేస్తున్నారన్నారు.ఆయుధాల వినియోగ విధానాలు, ఎలాంటి సందర్భంలో ఎలాంటి ఆయుధం వాడవలసి ఉంటుందో, ఆ ఆయుధం ఎలా పనిచేస్తుందో సిబ్బంది తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , ఆర్ ఐలు పోతలరాజు, జావేద్ , నారాయణ, ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది , కర్నూలు నగరంలోని మాంటిస్సోరి స్కూల్ , శ్రీలక్ష్మి స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణలో మెరుగైన శాతాన్ని సాధించాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రజల నుండి సేకరించే అభిప్రాయాల ప్రక్రియలో నంద్యాల జిల్లా రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం, ప్రజాభిప్రాయ సేకరణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలైన రెవెన్యూ, సర్వే, గృహనిర్మాణం, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, పింఛన్ పంపిణీ, కాలుష్య నియంత్రణ, ఆరోగ్య సేవలు, తదితర విభాగాల్లో ప్రజాభిప్రాయ సేకరణలో అసంతృప్తికర స్పందనలు రాష్ట్ర స్థాయిలో నమోదైన నేపథ్యంలో సంబంధిత అధికారులు సమన్వయంతో సరిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజలు ప్రభుత్వ సేవలను ఎలా అనుభవిస్తున్నారన్నదానికి ప్రతిబింబమని ప్రతి అధికారి తమ పరిధిలోని సచివాలయాల పనితీరును సమీక్షించి, తగు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 13 సచివాలయాలు ప్రజాభిప్రాయ సేకరణలో దిగువ స్థానంలో ఉన్నాయని, ఇది సిబ్బంది పనితీరు అసంతృప్తికరంగా ఉన్నట్లు స్పష్టం అవుతోందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పరిస్థితి కొనసాగితే, ఆయా సచివాలయ సిబ్బందిపై, సంబంధిత తహసీల్దారులు, ఆర్డీవోలపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదన్నారు. పనితీరు మెరుగుపరుచుకుని ప్రజాభిప్రాయ సేకరణలో మెరుగైన శాతాన్ని సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే డోన్, బేతంచర్ల, ఆత్మకూరు మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలు అసంతృప్తికరంగా ఉన్నట్లు ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైనట్లు తెలిపారు. పారిశుధ్య కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తూ, ప్రతీ మున్సిపాలిటీ మరియు గ్రామ సచివాలయ పరిధిలో రోజువారీ శుభ్రత పనులను పర్యవేక్షించాలన్నారు. ప్రజల అభిప్రాయాల ద్వారా ప్రభుత్వ పథకాల పనితీరు అంచనా వేయబడుతుందని, అందుకే ప్రతి శాఖ ప్రజల సంతృప్తిని లక్ష్యంగా పెట్టుకోవాలని ఆమె అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపడానికి అధికారులందరూ కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ డిఆర్ఓ రాము నాయక్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ..

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.?

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 135 ఫిర్యాదులు

- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.



కర్నూలు(విజయసారథి):కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 135 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) కర్నూలులో విఆర్ ఓ ఉద్యోగం ఇప్పిస్తామని గోనెగండ్లకు చెందిన విశ్వనాథ్ రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని ఉద్యోగం ఇప్పించలేదు, డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని కర్నూలు, స్టాంటన్ పురం కు చెందిన రాచపూడి మనోజ్ ఫిర్యాదు చేశారు. 2) నంద్యాలలో అగ్రి కల్చర్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఆకుల సురేంద్ర రూ. 3 లక్షల 10 వేలు తీసుకోని మోసం చేశాడని నందవరం మండలం, ముగతి గ్రామానికి చెందిన ఈడిగ భారతి ఫిర్యాదు చేశారు. 3) డబ్బులు ఇవ్వలేదు, కానీ డబ్బులు ఇచ్చిన్నట్లు రూ. 30 లక్షల కు ఇంటిని మార్ట్ గేజ్ డీడ్ డాక్యుమెంట్లు తయారు చేసి మోసాలకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, శరీన్ నగర్ కు చెందిన మరియమ్మ ఫిర్యాదు చేశారు.4) పొలంలోనికి రానివ్వకుండా దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మిగనూరు మండలం , గార్లదిన్నె గ్రామానికి చెందిన ఆనంద్ ఫిర్యాదు చేశారు. 5) కెవి సుబ్బారెడ్డి కళాశాల ? అశోక ఇంజనీరింగ్ కళాశాల కు ఎదురుగా రైల్వే ట్రాక్ అవతల కొందరు ఆకతాయిలు మా పొలంలో చెట్ల కింద మద్యం సేవించి తర్వాత మద్యం సేవించిన ఖాళీ సీసాలను పొలంలో అక్కడే పడేస్తూ, పొలం పనులకు వచ్చిన కూలీలను బెదిరిస్తున్నారని కల్లూరు మండలం, పెద్దటేకూరు గ్రామానికి చెందిన ఎర్రమల ఫిర్యాదు చేశారు.7) నా చిన్న కుమారుడు, కోడలు ఆస్తి గురించి గొడవలు పడి వృద్ధాప్యంలో నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూల్ సంజీవగాంధీ నగర్ కు చెందిన రాములమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐ లు పాల్గొన్నారు.

## కార్తీకమాసోత్సవాలు

శ్రీశైలం(విజయసారథి):కార్తీకమాసంలో మొదటి సోమవారము కావడంతో భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తున్నారు. అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలాచరించుకుని శ్రీస్వామిఅమ్మ వార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకుంటున్నారు. దర్శనం ఏర్పాట్లు కార్తీకమాసంలో ప్రభుత్వసెలవుదినాలు, కార్తీక సోమవారాలు మరియు కార్తీకపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి



చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది. దర్శనం ఏర్పాట్లువేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంత్రం గం. 4.00ల వరకు దర్శనాలను కొనసాగించాలన్నారు. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి రాత్రి గం. 10.30ల వరకు దర్శనాలు కొనసాగుతాయి. అదేవిధంగా కార్తీకమాస రద్దీరోజులలో అనగా శని,ఆది,సోమవారాలు శుద్ధఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు ( కార్తీకమాసములో మొత్తం 16 రోజులు) స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. అదేవిధంగా ఈ రద్దీరోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలుపుదల చేయడం జరిగినది. సిబ్బందికి ప్రత్యేక విధులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దా దా ప్ర గా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు. పేజి నెం: 2-2-క్యూలైన్లలో అల్పాహారంకార్తీకమాసమంతా క్యూకాంప్లెక్స్‌లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి. కార్తీకదీపోత్సవం భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడవీధి మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది..అన్నప్రసాద వితరణ భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి. అలాగే సాయంత్రం గం. 6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది. లడ్డు ప్రసాదాలు కార్తీకమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం 10 కౌంటర్ల ద్వారా ప్రసాదాలు అందజేయబడుతున్నాయి.

## ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం

.శ్రీశైలం(విజయసారథి):ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులైన సి.హెచ్. భరద్వాజశర్మ, జి. గంగమ్మ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు వీరితో ప్రమాణం చేయించారు. చంద్రవతి కల్యాణమండపములో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ముఖ్యతిథిగా విచ్చేశారు. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎ. అనిల్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో నియామకం కాబడిన ఇద్దరు సభ్యులైన సి.హెచ్. భరద్వాజశర్మ, జి. గంగమ్మ,ప్రత్యేక ఆహ్వానితులు ఎ. శ్రీనివాసులు ని కార్యనిర్వహణాధికారి ముందుగా స్వాగతించారు. అనంతరం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమములో శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ అక్టోబరు 16న భారత ప్రధాన మంత్రివర్యుల క్షేత్ర పర్యటన ద్విగ్విజయం అయినందుకు ముందుగా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ సహాయ సహకారాలతో శ్రీశైలక్షేత్ర అభివృద్ధిలో నూతన ధర్మకర్తలమండలి కృషి చేయాలని, సామాన్య భక్తులకు వసతి, దర్శన సౌకర్యాలను విస్తృతస్థాయిలో అమలు చేయాలని అన్నారు. అలాగే నూతన ధర్మకర్తల మండలిలో చెంచు గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, శ్రీశైలక్షేత్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నారన్నారు. ప్రణాళికబద్ధంగా క్షేత్రాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తరువాత ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. అక్టోబరు 31వ తేదీన జరిగే కృష్ణమ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు.నంతరం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన ధర్మకర్తల మండలి సహాయ సహకారాలతో, ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా అమలు పరుస్తూ శ్రీశైలక్షేత్ర మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీకి అనుగుణంగా ఆయా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. తరువాత ఈ ప్రమాణస్వీకారం చేసిన సి.హెచ్. భరద్వాజశర్మ, జి. గంగమ్మలు ప్రసంగించారు. ధర్మకర్తల మండలిలో అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తమ శాయ శక్తులా దేవస్థానం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమములో పలువురు దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు జిల్లావాసులు అప్రమత్తంగా ఉండాలి

ఉల్లి, మొక్కజొన్న, టమోటా రైతులు పంట కోత వాయిదా వేసుకోవాలని సూచన

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల(విజయసారథి):మొంథా తుఫాను ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలందరినీ అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో తుఫాన్ ప్రభావ భద్రతా చర్యలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. కార్తిక్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మొంథా తుఫాను కాకినాడ?విశాఖపట్నం మధ్య తీరం దాటుతుందని, దాని ప్రభావం రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు నంద్యాల జిల్లాపైనా ఉండే అవకాశముందని అన్నారు. తుఫాను ప్రభావం నేపథ్యంలో జిల్లాలోని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఉల్లి, మొక్కజొన్న, టమోటా రైతులు పంట కోతను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో సుమారు 30 శాతం మొక్కజొన్న కోత జరగగా, అధిక తేమ కారణంగా పంటలకు తక్కువ ధరలు పడే అవకాశం ఉందని, వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పంటలను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు పంట కోత వాయిదా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యాన అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగడం లేదని, ముఖ్యంగా ఆత్మకూరు పట్టణంలో నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆమె మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు మాత్రమే అందేలా చర్యలు చేపట్టాలని, అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలని ఆమె సూచించారు. అదే విధంగా ఆర్ఓ ప్లాంట్లలో క్లోరినేషన్ నిర్వహించడమే కాకుండా ఫిల్టర్ మెంబ్రేన్లను శుభ్రపరచాలని, నాణ్యత ప్రమాణాలు పాటించని ప్లాంట్లను సీజ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావంతో ప్రమాదావస్థలో ఉన్న మట్టి మిద్దెల్లో నివసించే ప్రజలకు నోటీసులు జారీ చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కెనాల్స్, చెరువుల వద్ద గండి పడిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఇసుక సంచులు వంటి అవసరమైన సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని, అధిక వర్షపాతం నమోదైతే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఆధార్ అప్‌డేట్ స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు ఆధార్ వివరాలు సరిచేయని వారు తప్పనిసరిగా బయోమెట్రిక్, చిరునామా తదితర వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా ఈ-కెవైసీ పూర్తి చేసి ప్రభుత్వ లబ్ధి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా పూర్తి చేయాలని, వర్షాల వల్ల నష్టపోయే పంటలపై ఈ-క్రాప్ నమోదు ఆధారంగా నష్టపరిహారం అంచనా వేయగలమని కలెక్టర్ వివరించారు. అదేవిధంగా విద్యార్థులకు జారీ చేసే అపార్ ఐడీలు కూడా ఈ క్యాంపుల్లో పొందేలా అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.

## అనంతపురం పేరు జాతీయ స్థాయిలో వినిపించాలి

తైక్వాండో విజేతలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

బెంగళూరులో జరిగే పోటీల్లో రాణించాలన్న ఎమ్మెల్యే

అనంతపురం(విజయసారథి):అనంతపురం పేరు జాతీయ స్థాయిలో వినిపించాలని తైక్వాండో విజేతలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 42వ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి జూనియర్ తైక్వాండో పోటీల్లో అనంతపురం వాసులు గెలుపొందారు. విజయనగరం జిల్లాలో జరిగిన పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో అర్బన్ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటిని కలవగా.. వారిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో అనంతపురం పేరు వినిపించేలా చేశారన్నారు. ఇప్పుడు బెంగళూరులో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో కూడా పతకాలు సాధించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్ కు క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని. తల్లిందండ్రులు తమ పిల్లల్ని క్రీడల వైపు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com